వ 18 సంవత్సరంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



మంగళవారం | 4 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 104

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.తదియ మ.2.30, శతభిషం ఉ.7.06, వర్జ్యం మ.1.08 నుంచి 2.39 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.05 వరకు

## పార్లమెంట్‌ను కుదిపేసిన
# మేళా తొక్కిసలాట

● పటిష్ఠ చర్యలు లేకపోవడం వల్లే తొక్కిసలాట జరిగిందన్న ప్రతిపక్షాలు ● విపక్షాల నిరసనలు..చర్చ పెట్టాలని డిమాండ్ ● నిరాకరించిన స్పీకర్, విపక్షం సభ నుంచి వాకౌట్



6 లో

కుంభమేళాలో గత నెల 29న మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. పటిష్ఠ చర్యలు లేకపోవడం కారణంగానే తొక్కిసలాట జరిగిందని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇదే విషయాన్ని సోమవారం పార్లమెంట్లో విపక్షాలు లేవనెత్తాయి. ఉభయ సభలు ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్తోపాటు పలు పార్టీల ఎంపీలు పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. తొక్కిసలాటపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సభ సజావుగా సాగేలా చూడాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరినా ఎంపీలు తమ నిరసన కొనసాగించారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు.

## కేంద్ర బడ్జెట్‌తో
# వికసిత్ భారత్

● ఏపీకి ఆక్సిజన్ అందించేలా బడ్జెట్ కేటాయింపులు ● గత విధ్వంస పాలనతో 30 ఏళ్లు వెనకపడిన ఏపీ ● ఇప్పుడే నిలదొక్కుకుంటున్నాం 15% వృద్ధి రేటు లక్ష్యం ● ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే అదే మైనస్ ● పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి బీజేపీ గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం ● ఢిల్లీలో మీడియా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు




2 లో

వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడారు. 2025-26 బడ్జెట్, ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని వివరించారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● ట్రంప్ దూకుడు
● వివిధ దేశాలపై టారిఫ్ పెంచిన ట్రంప్
● అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు
● భారత్ స్టాక్ మార్కెట్ సూచీలపై ప్రభావం

## కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు కుదేలు



6 లో

● ఎన్‌డిఏ హయాంలోనే యువతకు భరోసా
● రాహుల్‌కు పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించే చందం
● లోక్‌సభలో విపక్షనేత రాహుల్ ప్రసంగంపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## ఢిల్లీ ఎన్నికల ప్రచారం హోరెత్తింది



6 లో

● సీఈసీకి భాజపా ఏం ఆఫర్ ఇచ్చిందో..? నంటూ కేజ్రీవాల్ తీవ్ర వ్యాఖ్యలు ● ఆప్ పాలనలో దక్కింది చెత్త, విషపు నీరు మాత్రమేనని అమిత్ షా విమర్శలు

## పనామా కాలువ తీసుకుంటాం : ట్రంప్



6 లో

● పవర్‌ఫుల్ అప్‌డేట్ ఇచ్చిన ట్రంప్ ● త్వరలోనే దీనిపై ప్రకటన ఉంటుందని వెల్లడి ● బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాలకు
# నిధులు పెంచండి

● ప్రతిపాదిత బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌కు సహకారం అందించండి ● కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవితో చర్చించిన మంత్రి సీతక్క ● సీతక్క ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ● తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రశంసించిన కేంద్ర మంత్రి ● సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన సీతక్క



3 లో

ఢిల్లీలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవితో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సోమవారం నాడు భేటీ అయ్యారు. అంగన్వాడీ సెంటర్లకు అదనపు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు.

## విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం



7 లో

● ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం ● ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశంలో మంత్రి నారా లోకేష్ ● స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ

## డిప్యూటీ సీఎం మల్లుతో
# బీసీ కమిషన్ సమావేశం

● ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చ



7 లో

## రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు


● ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి గెలుపుకు కూటమి నేతలు కృషి చేయాలి ● కూటమి ప్రభుత్వ కార్యక్రమాల్ని మరింతగా ప్రజల్లోకి వెళ్లాలి ● వైసీపీని సమర్థవంతంగా ఎదుర్కోవాలి ● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.



7 లో

## అంతా ఇంతే!




ఉద్యోగులే కాదు, రూపాయి కూడా వణికిపోతోంది

## కుల గణన సర్వే రిపోర్ట్
# తప్పుల తడక

● బీసీ లెక్కలను తక్కువగా చూపారు ● అగ్ర కులాల జనాభాను ఎక్కువ చూపారు ● 2014లో బీసీలు 51 శాతం ఉంటే 2024లో 46 శాతం ఉంటారు ● కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగులను మోసం చేసింది ● బీసీ గణన ప్రభుత్వం పునః సమీక్షించాలి ● బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ గణన తప్పులు తడుకగా ఉందని తెలంగాణ బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆరోపించారు. సోమవారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లెక్కలను తక్కువగా చూపారనీ, అగ్ర కులాల జనాభాను ఎక్కువ చూపారనీ అన్నారు.




6 లో

## గ్రూప్-1 ఫలితాల విడుదలకు
# లైన్ క్లియర్



6 లో

● వివిధ రకాల అభ్యంతరాలు తిరస్కరించిన సుప్రీం

గ్రూప్-1 ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్-1పై దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. వివిధ రకాల అభ్యంతరాలతో అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నేడు(సోమవారం) విచారణ చేపట్టిన ధర్మాసనం వాటిని కొట్టివేసింది. దీంతో ఫలితాల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయ్యింది.

## మునిసిపాలిటీలపై
# పచ్చజెండా



2 లో

● కూటమి నేతల ఐక్యతతో వెలవెలబోయిన వైసీపీ ● హిందూపురంలో స్వయంగా పాల్గొన్న బాలయ్య ● నాలుగుచోట్ల ఎన్నికలు వాయిదా ● ఈసీకి ఫిర్యాదు చేసిన వైసీపీ నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు




# నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సోమవారం నోటిఫికేషన్ విడుదలైంది. నల్గొండ కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈనెల 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవు దినాలు ఉండటంతో ఈనెల 11న నామినేషన్ల పరిశీలించనున్నారు. 13న నామినేషన్ల ఉపసంహరణనకు చివరి గడువు. ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగనుంది. వరంగల్- ఖమ్మం- నల్గొండ నియోజకవర్గ పరిధిలో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ ఇలాత్రిపాటి తెలిపారు. అలాగే ఈ ఎన్నికల్లో 24,905 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

అటు ఏపీలో కూడా గుంటూరు - కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ విడుదలైంది. ఫిబ్రవరి 3 నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలవగా..10 తేది వరకూ నామినేషన్లను స్వీకరించనున్నారు. 11 తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. అలాగే 13న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. అనంతరం ఈనె 27న తేదీన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్జరుగనుంది. మార్చి 3న కౌంటింగ్ జరుగనుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజాను కూటమి బలపరిచిన అభ్యర్థిగా ఉన్నారు. పీడీఎఫ్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఉన్నారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా వైసీపీ ఉండనుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు పదవి కాలం మార్చి 27తో ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది.

### తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలకు
# నిధులు పెంచండి

- ప్రతిపాదిత బ్రేక్‌ఫాస్ట్ స్కీంకు సహకారం అందించండి
- కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవితో మంత్రి సీతక్క చర్చ
- మంత్రి ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి
- తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నానికి ప్రశంసలు
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రికి సీతక్క ధన్యవాదాలు



న్యూఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: ఢిల్లీలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవితో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సోమవారం నాడు భేటీ అయ్యారు. అంగన్వాడీ సెంటర్లకు అదనపు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల కోసం అల్పాహర పథకాన్ని అమలు చేసేందుకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరాన్ని వివరించారు. టీజీ ఫుడ్స్ చైర్మన్ ఎం ఏ ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ కమీషనర్ కాంతి వెస్లీతో కలిసి, మంత్రి సీతక్క కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించి గంట పాటు చర్చించారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలతో పాటు.. అంగన్ వాడీ చిన్నారులకు అల్పహార పథక అవసరాన్ని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 35,700 ఏ డబ్ల్యు సి లు పనిచేస్తుండగా..ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్ (ఐసిడిఎస్) ద్వారా మహిళలు, పిల్లలకు సంపూర్ణ పోషణను అమలు చేయడంలో తెలంగాణ అగ్రగామిగా ఉందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు మంత్రి సీతక్క.

ప్రస్తుతం 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల 8.6 లక్షల మంది పిల్లలకు సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం ద్వారా పూర్తి వేడి భోజనంతో పాటు గుడ్డు, స్నాక్స్ కు చిన్నారులకు అందచేస్తుంది. అయితే వివిధ కారణాల వల్ల కరోనా తర్వాత పలువురు చిన్నారులు పోషకార లోపంతో భాదపడుతున్నారు. అందుకే అంగన్వాడీ చిన్నారుల పోషణను మెరుగు పరిచేందుకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేస్తే చిన్నారులు ప్రతిరోజూ అదనపు పోషకాహారం అందుకుంటారు.దీంతో పాటు చిన్నారులు ప్రీ-స్కూళ్లకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహిస్తుంది. ఈ స్కీం వల్ల 8.6 లక్షల మంది అంగన్ వాడీ చిన్నారులు ప్రయోజనం పొందుతారు. ఒక్కో చిన్నారికి రోజుకు అల్పాహారం కోసం రూ. 8 ఖర్చు అయ్యే అవకాశాలు న్నాయి. అంటే ఈ పథకం అమలు చేయాలంటే ఏడాదికి రూ. 206 కోట్లు ఖర్చు అవుతాయి. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో బ్రెక్ ఫాస్ట్ స్కీం అమలు కోసం కేంద్ర సహకారాన్ని కోరారు మంత్రి సీతక్క. చిన్నారుల పోషకాహార అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

అయితే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రతిపాదనను కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి ప్రశంసించారు. చిన్నారులకు అల్పాహారాన్ని అందించే ఆలోచన చేయడం గొప్ప విషయమని అభినందించారు. చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ స్కీంకు కేంద్రం నుంచి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి వెల్లడించారు. బడ్జెట్ సమావేశాల్లో చర్చించి నిధులు మంజూరు కు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో తెలంగాణలో తాను పర్యటించి.. మహిళా శిశు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అధ్యయనం చేస్తామని పేర్కొన్నారు. తమ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.




### ఏఐ యూనివర్సిటీతో
## పెరగనున్న తెలంగాణా ప్రతిష్ఠ

- మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ యువ తను కృతిమ మేధ(ఏఐ)లో నిపుణులుగా తీర్ది దిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూని వర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం హైటెక్ సిటీలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తున్న డిపా జిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పోరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో పెట్టుబ డులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తాం. 200 ఎక రాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏటీ సిటీని నిర్మించబోతున్నాం. అక్కడే ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ యూనివర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వా మ్యం చేస్తాం. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణా... హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతాం" అని పేర్కొన్నారు. "రోజురోజుకీ టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. అదే సమయంలో కొత్త కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. యువత కొత్తగా ఆలోచించి వీటికి పరిష్కారాలను నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం" అని హామీ ఇచ్చారు. "హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్ వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు ఇక్కడి నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. మీకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతంగా ఇక్కడ పెట్టుబడులు పెట్టండి" అని కోరారు. "డీటీసీసీ భారత్ లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్ లో ప్రారంభించినందుకు సంతోషంగా ఉంది. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉపాధి దొరకబోతోంది. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించింది. అందుకు వారికి ధన్యవాదాలు" అని చెప్పారు. కార్యక్రమంలో డీటీసీసీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రెనీ లారోకే మోరిస్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లిన్ బిషప్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన అడ్డుకుంటే ఊరుకోం

- మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరో, పరిధినిధి: తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను బాలకార్మికులుగా చేర్చే ప్రయత్నం చేయొద్దని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో విద్యా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంయ తీసుకుంది. ప్రభుత్వ పక్షాన విద్యవ్యవస్థను మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరికీ విద్యా అందటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదర్శ ఇందిరమ్మ పాఠశాలలు, నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వసంత పంచమినీ పురస్కరించుకొని ఇవాళ(సోమవారం) వర్గల్ మండల కేంద్రంలోనీ శ్రీ విద్య సరస్వతి అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణలో ప్రతి ఒక్క బిడ్డ ఉన్నత విద్యావంతుడై తెలంగాణ అభివృద్ధితో పాటుగా దేశంలో కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుకున్నానని చెప్పారు. తల్లిదండ్రులు మీరు ఒక పూట శ్రమపడ్డ పిల్లలను చదివించడానికి శ్రద్ధ వహించాలని అన్నారు. ఏ ఆస్తి అన్న ఎప్పుడైనా పోవచ్చు కాని విద్యాకు సంభందించిన ఆస్తి ఎప్పుడు పోదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో అటు బాసర ఇటు వర్గల్ సరస్వతి అమ్మవారి ఆలయాలు మన ప్రాంతంలో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం తరఫున దేవాలయాల అభివృద్ధికి కానీ దేవాలయాలకు సంబంధించిన విద్యాలయాలకు అభివృద్ధికి సంభందించిన విషయంలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాలకార్మికులుగా చేర్చే ప్రయత్నం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ప్రధాన రాజకీయ పార్టీ పెద్దలు కులగణనలో వివరాలు ఇవ్వలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కల్వకుంట్ల ఫ్యామిలీలో ఎమ్మెల్సీ కవిత తప్పా ఎవరూ వివరాలు ఇవ్వలేదని చెప్పారు. సర్వే కోసం వెళ్లిన వాళ్లపైకి కుక్కలను వదిలిన వారూ ఉన్నారని అన్నారు. సహాయ నిరాకరణ లాగా కొందరు కావాలని వివరాలు ఇవ్వలేదని చెప్పారు. కులగణనపై అన్ని రాజకీయ పార్టీలు తమ స్టాండ్ ఏంటో తెలియజేయాలని చెప్పారు. గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.

బలహీన వర్గాల కోసం రేపు అసెంబ్లీలో అన్ని పార్టీలు తమ వాదన వినిపించాలని అన్నారు. కులగణన ఒక ఉద్యమం లాగా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఎవరు ఎంత అనే లెక్క తేలిందన్నారు. క్యాబినెట్ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. చేసి చూపించామన్నారు. కులగణన అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కులగణన కోసం పోరాటం చేసిన వారందరిని ప్రశంసించారు. ప్రభుత్వం నిర్ణయం నుంచి నివేదిక దాకా కులగణన ప్రక్రియలో భాగం అయినందుకు గర్వంగా ఉందన్నారు. బీసీ సోదరులందరూ రేపు ఉత్సవాలు జరపాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రేపు అసెంబ్లీకు రావాలని కోరారు. బీసీలకు న్యాయం జరగాలని కోరుకుంటే కేసీఆర్ రేపు అసెంబ్లీకి వస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ భేటి

- ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అంశాలపై చర్చ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పు మరియు ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ రంగు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో చర్చించారు. వచ్చిన విజ్ఞప్తులను వాటి పర్యవసానాలతో పాటు బి సి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారని సమాచారం.

# ఉత్కంఠ రేపుతున్న ఎస్సీ వర్గీకరణ

- ఏక సభ్య కమిషన్, క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 11, 2024న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించింది.. ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమావేశం ప్రారంభమైంది. క్యాబినెట్ సబ్ కమిటీ, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ మొదలైంది. ఈ సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, సభ్యుడు మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందించనుంది. ఆగస్టు1, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ మేరకు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 11, 2024న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ నేడు ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందించనుంది. మంగళవారం జరిగే క్యాబినెట్ సమావేశంలో మంత్రిమండలి దృష్టికి ఈ రిపోర్టు రానుంది. మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో దీన్ని ఆమోదించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. కాగా, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ "వెయ్యి గొంతులు- లక్ష డప్పులు" కార్యక్రమాన్ని ఫిబ్రవరి 07న చేపట్టనున్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలంటూ మందకృష్ణ ఇప్పటికే డిమాండ్ చేశారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణనే అంటూ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండాలని కోరారు. మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## గ్రూప్-1 ఫలితాల విడుదలకు లైన్ క్లియర్

- వివిధ రకాల అభ్యంతరాలు తిరస్కరించిన సుప్రీం



తెలంగాణ బ్యూరో ప్రతినిధిబీ గ్రూప్-1 ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్-1పై దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. వివిధ రకాల అభ్యంతరాలతో అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నేడు(సోమవారం) విచారణ చేపట్టిన ధర్మాసనం వాటిని కొట్టివేసింది. దీంతో ఫలితాల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయ్యింది. గతంలో గ్రూప్-1 నియామకాలకు సంబంధించి పలువురు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే వారి పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కాగా, తెలంగాణ ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు.. పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కేసుల అడ్డంకులు తొలగిపోవడంతో టీజీపీఎస్సీ త్వరలో గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయనుంది. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి గ్రూప్-1 నియామకాలు ఇవే కావడం విశేషం. కాగా, తెలంగాణలో గ్రూపు-1 మెయిన్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకూ జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం 563 పోస్టులకు గానూ 31,403 (క్రీడల కోటా కలిసి) మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. అయితే జీవో 29ను రద్దు చేయాలని, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. రాజకీయ పార్టీలు సైతం వారికి మద్దతు తెలపడంతో ఆందోళనలు తీవ్రతరం అయ్యాయి. హైదరాబాద్ నగరంలో లాఠీ ఛార్జ్ సైతం జరిగింది. పెద్దఎత్తున నిరసన తెలిపిన అభ్యర్థులు ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ వారికి ఎదురుదెబ్బ తగలడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. పరీక్షలు మొదలైన రోజే కేసు విచారణకు రావడంతో పరీక్షలు నిలిపివేసేందుకు కోర్టు అనుమతి ఇవ్వలేదు. దీంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అయితే నేడు విచారణ చేపట్టిన ధర్మాసనం అభ్యర్థుల పిటిషన్లు కొట్టివేసింది.

# తెలంగాణ ఎమ్మెల్యేల అనర్హత కేసు.. సుప్రీంకు కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ సుప్రీంకోర్టులో కేటీఆర్ పిటిషన్ వేయగా వాయిదా పడింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లా వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి వీటిని విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది..తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు(సోమవారం) జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను జతచేసింది ధర్మాసనం. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లా వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి వీటిని విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఈనెల10న పాత పిటిషన్‌తో కలిపి విచారణ చేస్తామని సుప్రీంకోర్టు వెల్లడిస్తూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది. కాగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.

తెలంగాణ స్పీకర్‌పై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడంపై సుప్రీం స్పందిస్తూ.. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా అంటూ సుప్రీం ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కొని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీకి ధర్మాసనం ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.

## బీసీ గణన తప్పుడు రిపోర్ట్

- రాష్ట్ర ప్రభుత్వం పున: సమీక్షించాలి
- బీసీ సబ్ కమిటీలో ఉత్తంకుమార్ రెడ్డి ఎలా ఉంటారు?
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కుల గణన సర్వే రిపోర్ట్ తప్పుల తడకగా ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ గణన పేరుతో చేపట్టిన సర్వేలో ప్రధానంగా బీసీ కులాలకు అన్యాయం జరిగే విధంగా సర్వే చేసిందని విమర్శించారు. సోమవారం సచివాలయం మీడియా సెంటర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... బీసీ లెక్కలను తక్కువ చేసి అగ్ర కులాల జనాభా ను ఎక్కువ చేసి చూపించడం ఇది బీసీ లను అమనిచడమేనని అన్నారు. 2014 లో బీసీ లు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఉంటారా అని ప్రశ్నించారు. కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసిందని, ఇది బీసీ వ్యతిరేక ప్రభుత్వం అని ఆరోపించారు. 2014 నుంచి 2024 వరకు 21లక్షల మంది బిసిలను తక్కువ చేసి చూపించారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర జరుగుతుందని ఆయన అన్నారు. బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. బీసీ సబ్ కమిటీ కి బట్టి ,పొన్నం ఉండాలి కానీ ఉత్తమ్ ఎలా ఉంటారని ప్రశ్నించారు. సమగ్ర కుల సర్వే రిపోర్ట్ ను ప్రజల ముందు బయట పెట్టాలని, మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వే రిపోర్ట్ లను చెత్తబుట్టలో వేస్తాం అని ప్రకటించారు.

## సినీ నిర్మాత కేపీ చౌదరి ఆత్మహత్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డ్రగ్స్ కేసులో సంచలనం సృష్టించిన కేపీ చౌదరి సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఆనారోగ్య కారణాలతోనే ఆయన సూసైడ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. సినీ నిర్మాత కేపీ చౌదరి గోవాలో ఇవాళ(సోమవారం) ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో డ్రగ్స్ కేసులో కేపీ చౌదరి అరెస్ట్ అయ్యాడు. ఆనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. గతంలో డ్రగ్స్ కేసులో కేపీ చౌదరిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. వరలక్ష్మి టిఫిన్ డ్రగ్స్ కేసులో నిందితుడుగా కేపీ చౌదరి ఉన్నారు. చాలామంది సినీ సెలబ్రిటీలకు డ్రగ్స్ అందజేసినట్లు గతంలో ఆరోపణలు వచ్చాయి. ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అయితే, డ్రగ్స్ కేసులో సినీ నిర్మాత కేపీ చౌదరిని గతంలో రాజేంద్రనగర్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. గోవా నుంచి మాదక ద్రవ్యాలను తరలిస్తూ పోలీసులకు చౌదరి పట్టుపడ్డారు. గోవా నుంచి 100 ప్యాకెట్ల కొకైన్ తీసుకు రాగా.. 90 ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో 10 ప్యాకెట్లు ఎవరికి అమ్మారన్న విషయంపై పోలీసుల దర్యాప్తు చేశారు. సినీ నిర్మాత కేపీ చౌదరి అరెస్ట్‌తో సినీ డ్రగ్స్ లింక్స్ తెర మీదకు వచ్చాయి. కేపీ చౌదరి అరెస్ట్‌తో పలువురు సెలబ్రిటీల్లో టెన్షన్ పడ్డారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు కుదేలు


- ఎన్‌డిఏ హయాంలోనే యువతకు భరోసా
- రాహుల్‌కు పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించే చందంపై అర్థంలేని, అసత్యాలతో కూడిన విమర్శలు చేయడం హాస్యాస్పదం
- లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ప్రసంగంపై మండి పడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ: పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. ఉపాధి కల్పన విషయంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ (యూపీయే హయాంలో) వారి అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ ఎన్డీయే ప్రభుత్వంపై అర్థంలేని, అసత్యాలతో కూడిన విమర్శలు చేయడం హాస్యాస్పదం.అన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి .2004-2014 వరకు దేశంలోని అన్ని రంగాలు ఎలా ఇబ్బందులు పడ్డాయో తెలిపేందుకు వేల ఉదాహరణలున్నాయి. కానీ ఇవాళ రాహుల్ గాంధీ పార్లమెంటులో ఉపాధి విషయంలో మాట్లాడారు కాబట్టి.. దీనికి సంబంధించిన కొన్ని వాస్తవాలను, నాటి కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. కాంగ్రెస్ 10 ఏళ్ల పాలనలో ఉపాధి అవకాశాలు 6% పెరిగితే, బీజేపీ 10 ఏళ్ల పాలనలో (2014-2024) 36% పెరిగాయన్నారు. యుపిఏ హయాంలో 2.9 కోట్ల ఉద్యోగాల సృష్టి జరిగితే, ఒక్క 2024వ సంవత్సరంలోనే 4.9 కోట్ల ఉద్యోగాల సృష్టి జరిగిందని గుర్తించాలన్నారు. 2014 నుంచి 2024 వరకు మొత్తంగా 17.6 కోట్ల కొత్త ఉద్యోగాల కల్పన జరిగిందపి, వ్యవసాయ రంగంలో ఉపాధి.. కాంగ్రెస్ హయాంలో 16% తగ్గితే, మోదీ హయాంలో 19% పెరిగిందని వివరించారు కిషన్ రెడ్డి . సేవా రంగంలో ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ హయాంలో 25% పెరిగితే, మోదీ హయాంలో 36% పెరిగాయని, 2023-24 నాటికి దేశంలో నిరుద్యోగిత రేటు 3.2 శాతానికి తగ్గిపోయింది. అలాగే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని ఉపాధి పొందుతున్నవారు 2013 లో 33.95% కాగా, 2024 లో అది 54.81%కు పెరిగిందని, గ్రామీణ మహిళలలో సొంత బ్యాంకు ఖాతా కలిగిన కార్మికులు/చిరు వ్యాపారులు 2017-18లో 19% ఉండగా, 2023-24 నాటికి ఇది 31.2 శాతానికి పెరిగింది. ఇది స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఆదాయాన్ని ఆర్జించే మహిళా కార్మికులు/చిరు వ్యాపారుల సాధికారతకు అద్దంపడుతుంది. ఈ గణాంకాలన్నీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఓపెన్ సోర్స్) అందించిన నివేదికలో స్పష్టంగా తెలియజేసినవే. కనీస విషయాలపై పార్లమెంటు వేదికగా అబద్ధాలు మాట్లాడిన రాహుల్ గాంధీ.. తాను పార్లమెంటులో మాట్లాడిన ప్రతిసారీ తన అసమర్థతలోని కొత్తకోణాన్ని బయటపెట్టుకుంటున్నారన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
టెండరు ప్రకటన
కొటేషన్ నోటీసు నెం.03/EE (PD-NZ/GHMC/2024-25, తేది: 03-02-2025
పని పేరు: సీల్డ్ కొటేషన్లు: i) గిర్డర్‌లోని పగుళ్ల వెంట 'V' గ్రూవ్‌ని తయారు చేయడం & ఈపాక్సీ పుట్టీతో గ్రూవ్‌ని మూసివేయడం ii) హైడ్రాలిక్ పంప్ ఉపయోగించి స్పాన్ యొక్క సూపర్ స్ట్రక్చర్‌ను ఎత్తడం iii) ఎలక్ట్రోమెట్రిక్ బేరింగ్‌తో ఉన్న బేరింగ్‌ను తొలగించడం ద్వారా లైన్ మరియు లెవెల్‌కు సరైన స్థితిలో సరఫరా చేయడం, అమర్చడం మరియు ఫిక్సింగ్ చేయడం iv) డెక్ స్లాబ్‌కు మద్దతు ఇవ్వడానికి అద్దె ఛార్జీలతో పాటు అందించడం మరియు ఫిక్సింగ్ చేయడం v) IRC SP-69 ప్రకారం కంప్రెషన్ సీల్ ఎక్స్‌పాన్షన్ జాయింట్ సరఫరా vi) యాంటీకార్బొనేషన్ పెయింట్ సరఫరా మరియు డెలివరీ. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేది మరియు సమయం: 04-02-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి 11-02-2025 సా॥ 5.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: EE, PD-NZ, GHMC, సెల్ నెం.: 9959442013. గమనిక: కొటేషన్లు సమర్పించడానికి వివరణాత్మక వివరణలు మరియు షరతులను www.ghmc.gov.in వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం AEE 7331189758 ని సంప్రదించండి.
DIPR.RO.No.9934-PP/CL/Advt/1/2024-25 , Dt: 03-02-2025 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PD-NZ, GHMC

# సంపాదకీయం



editpage@suryaa.com

హిందూ మహాసముద్రం, బే ఆఫ్ బెంగాల్ సముద్రాల సరిహద్దులతో ఏర్పడిన ద్వీప దేశంగా భారత దేశ తీరానికి 50 కిమీ దూరంలో ఉన్న శ్రీలంక 04 ఫిబ్రవరిన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లలో మునిగి ఉన్నది. 1972 వరకు ఈ ద్వీపాన్ని 'సిలోన్'గా పిలవడం జరిగేది. 1948లో పాక్షిక స్వాతంత్ర్యం పొంది, 22 మే 1972లో పూర్తి స్వతంత్రం పొందిన తర్వాత 1978, 04 ఫిబ్రవరి రోజున బ్రిటీష్ వలస పాలన నుంచి స్వాతంత్ర్యం పొంది అధికారికంగా "ప్రజాస్వామ్య సామ్యవాద గణతంత్ర శ్రీలంక"గా రూపాంతరం చెంది ప్రెసిడెన్షియల్-పార్లమెంటరీ మిశ్రమ వ్యవస్థగా తనదైన రాజ్యాంగంతో అనేక ఒడుదుడుకులు మధ్య నేడు 77వ స్వాతంత్ర్య దినోత్సవాలను 04 ఫిబ్రవరి 2025న నిర్వహించుకోనున్నది. పశ్చిమ ఈశాన్య భారత బెంగాల్, ఒడిసాలో నుంచి వలస వచ్చిన ఆధునిక ఇండో-ఆర్యన్ సెట్లర్ను సింహలీస్ అని పిలవడం జరుగుతున్నది.

ప్రస్తుతం 23.5 మిలియన్ల శ్రీలంక జనాభాలో 75 శాతం సింహలీస్, 11 శాతం శ్రీలంక తమిళులు, 9 శాతం వరకు ముస్లిమ్ మూర్లు 4 శాతం భారత తమిళుల జనాభా ఉన్నది. అత్యధిక సింహలీలు బుద్ధిస్టులుగా, తమిళులు హిందువులుగా రెండు గ్రూపుల మధ్య విభేదాలతో రెండున్నర దశాబ్దాల పాటు ఎల్టిటిఈ, అధిక జనాభా ఉన్న సింహలీస్ (ప్రభుత్వ సహకారంతో) మధ్య వర్గ పోరు (1976-2002) కూడా జరగడం, అనేక హింసాత్మక ఘటనలు చేటు చేసుకోవడం, చివరికి ఎల్టిటిఈ పోరాటాలను అడ్డుకోవడం, అంతం చేయడం చూసాం. శ్రీలంక ప్రభుత్వాలు, ఆర్థిక సంక్షోభాల నడుమ కొనసాగుతున్న శ్రీలంక ప్రయాణంలో ఆహార, ఇంధన, ఔషధాల కొరతలు కూడా తోడుకావడంతో పలు ప్రజా ఉద్యమాగ్నులు ఎగిసి పడడం చూసాం.

శ్రీలంక సంస్కృతి, నాగరికతను పరిశీలిస్తే దానిపై బుద్ధిస్టుల, హిందువుల, వలస పాలకుల, జాతి వైవిధ్య, ఆధునిక ప్రపంచీకరణ ప్రభావాలు ప్రస్ఫుటంగా కనుపిస్తాయి. శ్రీలంకలో సామాజికపరంగా కులమత వ్యవస్థలు భారతదేశంలో ఉన్నట్లుగానే కనిపిస్తాయి. 16వ శతాబ్దంలో శ్రీలంక తీరప్రాంతాలు పోర్చుగీస్ అధీనంలో, 17వ శతాబ్దంలో డచ్ల అధీనంలో పాలన కొనసాగింది. 1796 నుంచి ఈ ద్వీప ప్రాంతం బ్రిటీష్ అధీనంలోకి క్రమంగా మారడం, 1833లో పూర్తిగా బ్రిటీష్ పాలన పగ్గాలు పట్టి ఈ ద్వీపానికి 'సిలోన్'గా నామకరణం చేసి వలక పాలన కొనసాగించడం, వలస పాలన 1948 వరకు కొనసాగడం చూసాం. సిలోన్ ప్రాంతం 1972లో శ్రీలంక రిపబ్లిక్గా పేరు మారడం, 04

## సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంక

ఫిబ్రవరి 1948న పూర్ణ స్వతంత్ర పొందిన తనదైన రాజ్యాంగం ప్రకారం "ప్రజాస్వామ్య సామ్యవాద గణతంత్ర శ్రీలంక"గా రూపాంతరం చెందడం జరిగింది. శ్రీలంక రాజధానిగా 'శ్రీ జయర్ధనేపుర కొట్టె (కొలంబో)' పాలన కేంద్రంగా పని చేస్తున్నది. 2022లో నాటి అధ్యక్షుడు గొటబాయ రాజపాక్సా పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయడంతో ప్రభుత్వం రాజీనామా చేయవలసివచ్చింది. శ్రీలంక అధ్యక్షుడిని ఎన్నిక ద్వారా ఎంచుకోవడంతో పాటు 225 మంది కలిగిన లెజిస్లేటివ్ పార్లమెంట్ ద్వారా ప్రధాన మంత్రిని ఎన్నుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం అధ్యక్షుడిగా 'అరుణ కుమార దిసనాయకె', ప్రధానిగా 'హరిణి అమరసూర్య'లు సేవలు అందిస్తున్నారు. గతంలో దీర్ఘకాలం పాటు శ్రీలంకకు పెద్దన్న వలె నిలిచింది మన భారత్. ప్రస్తుత డిజిటల్ యుగంలో మారుతున్న సమీకరణాల ఆధారంగా ఆర్థిక చేయూత బూచీ చూపుతూ చైనా నాయకత్వం శ్రీలంకను మచ్చిక చేసుకోవడం చూస్తున్నాం. 04 ఫిబ్రవరి 2025న శ్రీలంక జురుపుకుంటున్న 77వ స్వాతంత్ర్య దినోత్సవం-2025 ఇతివృత్తంగా "జాతీయ పునరుజ్జీవనానికి ఐక్యం అవుదాం" అనే అంశాన్ని తీసుకొని ఘనంగా నిర్వహించుకోవడానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో రాజధాని కేంద్రంగా జాతీయ పతాకాన్ని ఎగిరేయడం, ఆకర్షణీయ రక్షణ దళాల కవాతులు, సంస్కృతి సంప్రదాయాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ ఘన కీర్తిని చాటే ప్రదర్శనలు లాంటివని అనేకం నిర్వహిస్తారు. అనేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంక రానున్న రోజుల్లో శాంతియుతంగా ప్రగతి పథాన స్థిరంగా అడుగులు వేయాలని కోరుకుందాం, మన పొరుగు దేశవాసులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేద్దాం.

## దిశ మారిన బడ్జెట్‌తో దశ మారేనా?

కేంద్ర బడ్జెట్ నడక సవ్యదిశలో మారడం ముదావహం. అయితే దశ మార్చేంతగా ఉందా అన్నది ప్రశ్నార్థకం.' దేశమంటే మట్టికాదోయ్, మనుష్యులోయ్ ' అన్న గురజాడ మాటను ఉటంకిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన తాజా బడ్జెట్ స్థూలంగా చూస్తే నిరాశ పరచలేదు. మన రాష్ట్రానికి రావాల్సినంత రాలేదు ( మన లాగే కేంద్రం నడవడానికి మద్దతు ఇస్తున్న బీహార్ కి దక్కిందానితో పోలిస్తే) అన్నది పక్కన పెట్టి ఆలోచిస్తే ఫరవాలేదు అని అభిప్రాయ పడొచ్చు. తప్పేం లేదు.


ఆర్థిక సర్వే ప్రకారం దేశం అనుకున్నంత వేగంగా వృద్ధి చెందడం లేదు. ఆరున్నర శాతం వరకూ ఉండొచ్చు. అందులో మళ్లీ పారిశ్రామిక ప్రగతి ఫరవాలేదు. కానీ వృద్ధి కి ఊతం ఇచ్చే సేవల రంగం కుదేలై ఉంది. సేవల రంగం బాగా పుంజుకుంటే గానీ లాభం లేదు. ముఖ్యంగా సాధారణ ప్రజానీకం చేసే వినియోగం ద్వారా రావాల్సిన రాబడి రావడం లేదు. అందుకు ముఖ్య కారణం వారి చేతిలో డబ్బు ఆడడం లేదు. అంతో ఇంతో ఉన్నది పెరిగిన ధరల వల్ల ముఖ్యమైన వాటికే సరిపోతుంది. ఆ డిమాండ్ పెంచాలంటే వారికి ద్రవ్యోల్బణం నుండి ఊరట కలగాలి. మిగులు ఉండేలా చూసుకోవాలి. అందులో భాగం గానే వేతన జీవులకు పన్నులో భారీ ఊరట కలిగించడం జరిగింది. ఒకే సారి ఏడు లక్షల వార్షికాదాయం నుండి పన్నెండు లక్షల ఆదాయం వరకూ పన్ను మినహాయింపు ఇవ్వడం అభినందనీయం. నెలకు లక్ష సంపాదిస్తున్న దాదాపు కోటి మంది ఆ మిగులుతో డిమాండ్ పెరగడానికి, ఆర్థికం పుంజుకోడానికి కారణమౌతారని ప్రభుత్వం ఆలోచిస్తుంది. అదే విధంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కూడా బ్యాంకు ఋణసదుపాయం రెట్టింపు కి పెంచడం కూడా మంచి పరిణామం. కోటి మంది అసంఘటిత కార్మికుల పట్ల కూడా ప్రభుత్వం సవ్యంగానే చర్యలు తీసుకుంది. అయితే ఇంకా చాలా చెయ్యాల్సింది ఉంది. అరవై ఐదు శాతం యువత ఉన్న భారతం బలోపేతం కావాలంటే వారంతా నైపుణ్యత ఉన్న మానవ వనరులుగా మారాలి. అందుకు పూర్తి సహకారం ప్రభుత్వం అందించాలి. ఆ మేరకు విద్య, ఉపాధి పట్ల కేటాయింపులు పెరగాలి. ఆంధ్ర ప్రదేశ్ కి కేటాయించిన గిరిజన విశ్వ విద్యాలయం లాంటివి నిధుల లేమి వల్ల వెనకడుగు వెయ్యకుండా శరవేగంతో పూర్తికావాలి. గ్రామీణ ప్రాంతాలకు ఉపాధికి హామీ ఇస్తున్న పథకానికి కేటాయింపులు తక్కువగా ఉండడం కూడా సారి కాదు. కృత్రిమ మేధ లాంటి వాటిపై పరిశోధనలకు పెద్ద పీట వెయ్యాలి. దీర్ఘకాలిక వ్యూహం లో భాగంగా కొన్ని పంటలను సాగు పెంచేలా ప్రోత్సహించడం బాగుంది కానీ సమగ్రంగా రైతు కి అన్నివిధాలా లాభం కలిగేలా పొలం నుండి మార్కెట్ వరకూ మద్దతు దొరికేలా చూస్తే అది భారతావనికి లాభదాయకం అవుతుంది. సంపన్న వర్గాలకు సంపద పన్ను విధించి కొంత బాధ్యత ఇస్తే బాగుండేది. జీఎస్టీ కూడా ప్రజానుకూల దిశగా మారాలి.

మారుతున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో, రూపాయి విలువ, ద్రవ్యోల్బణం తదితర అంశాలపై పూర్తి అదుపు ఎటూ ఉండదు కాబట్టి అదుపు ఉన్న అంశాలపై పూర్తి దృష్టి పెట్టడం ద్వారా దెబ్బ తీవ్రత తగ్గించుకోవచ్చు. విద్య, ఆరోగ్యం, నిరుద్యోగిత పై శ్రద్ధ చూపి, కేటాయింపులు భారీగా పెడితేనే వికసిత భారతం సాధ్యం. ఆ దిశ వైపు తిరగడమే కాదు ముందుకు నడవాలి.

**డా. డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ.**
**9440836931.**

## ఆంధ్రుల ఆశలకు కేంద్ర బడ్జెట్ లో న్యాయం జరిగిందా?

■ నిలకడ లేని నితీష్ కుమార్ ని ప్రసన్నం చేసుకునే యత్నం ■ అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఏపికి మిగిలింది విదిలింపులే ■ భారీ ఆర్థిక సహాయం ప్రకటిస్తుందని ఆశించిన రాష్ట్ర ప్రజలపై నీళ్లు ■ అమరావతికి షరతులు లేని ఆర్థిక సహాయం గ్రాంటు దక్కేనా? ■ పోలవరానికి నిధులు లెక్కలేంటి?



**సుంకవల్లి సత్తిరాజు**
**9704903463**

నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా 8 వ సారి ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ కు నిధులు సమకూర్చినట్లు పైకి కనిపించినా ఆ నిధుల వలన విభజిత ఆంధ్ర ప్రదేశ్ కోలుకుంటుందా? ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన ప్రధానాంశాలైన అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు వంటి కీలకమైన విషయాల్లో ఇటీవల కొంత ఉదారంగా వ్యవహరించిన మోడీ నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ బడ్జెట్లో కూడా కొన్ని నిధులు కేటాయించింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలను ఆమోదించడం బాగానే ఉన్నా, పోలవరం ఎత్తు తగ్గించడం బాధాకరం. ఈ ఏడాది బీహార్ రాష్ట్ర అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలను దృష్టిలో నుంచుకుని తన ప్రభుత్వానికి మద్ధతునిస్తున్న నితీష్ కుమార్ ను సంతృప్తి పరచడానికి మోడీ ప్రభుత్వం బీహార్ రాష్ట్రానికి వరాల జల్లు కురిపించింది.

కేంద్ర ప్రభుత్వం నుండి నిలకడ లేని నితీష్ కుమార్ పార్టీ ఎప్పుడైనా వైదొలగవచ్చు. నితీష్ నాయకత్వం లోని జెడియు కేంద్రానికి తన మద్దతు ఉపసంహరించుకున్నా మోడీ ప్రభుత్వానికి ఎలాంటి ప్రమాదం లేదు. చంద్రబాబు నాయకత్వం లోని తెలుగు దేశం మద్దతు ఉపసంహరించుకుంటే కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వం కుప్పకూలిపోయే ప్రమాదముంది. ఈ ప్రమాదాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు ఇప్పటికే కొన్ని నిధులను మంజూరు చేసింది. కేవలం అప్పుల రూపంలో సహాయ పడిన కేంద్రం వాస్తవంగా ఆంధ్రప్రదేశ్ కు చేసిందేమీ లేదనే చెప్పాలి. విశాఖ ఉక్కుకు ఇటీవల 11,440 కోట్ల రివైవల్ ఫండ్ కేటాయించడం, కొన్ని రహదారుల నిర్మాణానికి చేయూత నివ్వడం తప్ప, అప్పుల ఊబిలో కూరుకుపోయి, వడ్డీలు చెల్లించడానికి కూడా రాష్ట్ర ఆదాయం సరిపోని నిస్సహాయ స్థితిలో ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఈ బడ్జెట్ లో భారీ ఆర్థిక సహాయం ప్రకటిస్తుందని ఆశించిన రాష్ట్ర ప్రజలకు నిర్మలా సీతారామన్ నిరాశ మిగిల్చారనే చెప్పాలి. అయితే గతంలో కంటే మోడీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ పట్ల కొంత సానుకూల వైఖరి ప్రదర్శించారనే చెప్పవచ్చు.

ఉమ్మడి రాష్ట్ర విభజనతో, అప్పులతో, రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిన రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక హెూదా కాని, ఆర్థిక ప్యాకేజీ గాని ప్రకటించక పోవడం విచారకరం. టిడిపి మద్ధతుతో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మనుగడ సాగిస్తున్నా విభజన హామీలు నెరవేరక పోవడం విచారకరం. తెలుగు కవి గురజాడ పద్యాన్ని ఉటంకించడం తెలుగు రాష్ట్రాలకు సరైన న్యాయం చేసామని నిర్మలా సీతారామన్ భావన కావచ్చు. ఒక వైపు కరువు సీమ రాయల సీమలోని జిల్లాలు, మరో వైపు వెనుకబడ్డ ఉత్తరాంధ్ర లోని జిల్లాలకు ప్రస్తుత కేంద్ర బడ్జెట్ లో న్యాయం జరిగిందా? రైల్వేజోన్ అంశం ఇప్పటికీ సందిగ్ధంగానే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అమరావతికి షరతులు లేని ఆర్థిక సహాయం గ్రాంటు రూపంలో అందించాలి. పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తయ్యేలా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. విశాఖ ఉక్కుకు స్వంత గనులను కేటాయించి, ప్రైవేటీకరణ కు స్వస్తి వాక్యం పలకాలి. రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రుల ఆవేశాన్ని చల్లార్చాలనే అప్పటి కేంద్ర ప్రభుత్వం పోలవరానికి జాతీయ హెూదా ప్రకటించింది.

అయితే మనలో అనైక్యత, రాజకీయ విబేధాల వలన పోలవరం పూర్తి కావడంలో జాప్యం జరిగింది. దయాఫ్రం వాల్ దెబ్బతిని, తిరిగి మొదటి దశకు వచ్చింది. పోలవరం పనులు జరుగుతున్నా, భవిష్యత్తులో కేంద్రం యొక్క సహకారాన్ని బట్టే ప్రాజెక్టు పూర్తికాగలదు. రాజకీయాలు అభివృద్ధికి అడ్డంకి కారాదు. రాజకీయాలు అశాశ్వతం.. ప్రజల ప్రయోజనాలు శాశ్వతం. ఈ విషయాన్ని విస్మరించడం వలన విభజన హామీలు అమలు కాలేదు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకహెూదా ఇస్తే రక్షణ బడ్జెట్ కు నిధులు సరిపోవని ఒకసారి, 14 వ ఆర్థిక సంఘం అంగీకరించలేదని మరొకసారి, దేశంలో ఏ రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా లేదని ఇంకొకసారి చెబుతూ ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వకపోవడం క్షంతవ్యం కాదు. ప్రత్యేక హెూదాకు తగిన కారణాలు ఆంధ్రప్రదేశ్ కు లేవని కేంద్రం కొంతకాలం వాదించింది... పెద్దల సభలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఇచ్చిన హామీని స్మరింపక విస్మరించింది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటులో కాలయాపన చేసి, చివరికి దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించింది. పదేళ్లలో ఇవ్వవలసిన సంస్థలను ముందే మంజూరు చేశామని అరకొర నిధులతో మభ్యపెట్టడం చూస్తున్నాం. లక్షల కోట్లు ఆంధ్ర ప్రదేశ్ కు ఇచ్చామని, వాటిని రాష్ట్రం వినియోగించుకోలేక పోతున్నదని గతంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలు చేసిన ప్రకటన ప్రజల్లో పరిహాస ప్రాయమైనది. వెనుక బడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు బుందేల్ ఖండ్ లేదా కోరాపుట్-బోలంగిర్ -కలహండి (కె.బి.కె) తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు కావడం లేదు. విశాఖపట్నం- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఊసే ఎత్తడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎవరు ఎన్ని విన్నపాలు చేసినా, హస్తిన పెద్దలు ఆలకించే స్థితిలో లేరు. గతంలో ప్రజా ఉద్యమాలకు తలొగ్గేవారు. ఇప్పుడు నెలల తరబడి, సంవత్సరాల తరబడి చేస్తున్న ఉద్యమాలను కూడా ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రజలు కూడా ఉద్యమాలను సీరియస్ గా తీసుకోవడం లేదు. ఉద్యమాలు చేసినా పట్టించుకోరనే నైరాశ్యం, మన కెందుకలే అనే సంకుచితత్వం ప్రబలింది. ఇకనైనా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించి కేంద్రం నిర్మాణాత్మక వైఖరి ప్రదర్శించాలి.

## ట్రంప్ టారిఫ్ భారం ఎవరి కెంత?

■ అమెరికన్ వినియోగదారులపై కూడా పడనుందా ! ■ అమెరికన్లపై పన్నుల భారం ఉండదని ట్రంప్ పిడివాదం ■ పలు దేశాలు చెల్లించేలా పన్నుల ఆర్థిక భారం ■ 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్లై సంతకాలు చేసిన తెంపరితనం ■ అక్రమవలసదారులపై బలవంతంగా డిపోర్టేషన్ ప్రదర్శించిన అమానవీయం



**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

78 ఏండ్ల డొనాల్డ్ ట్రంప్ అమెరికా 47వ అధ్యక్ష ఎన్నికల్లో ప్రచారం నుంచి మొదలుకొని జనవరి 20, 2025 రోజుల ప్రమాణ స్వీకారం చేసే వరకు సంచనాలకు తెరలేపుతూనే ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో ఓటర్లనుద్దేశించి మాట్లాడుతూ "రానున్న తన అధ్యక్ష పాలనలో అమెరికన్లకు పన్నులు ఉండవని, ఆ పన్నుల ఆర్థిక భారాన్ని వివిధ దేశాలు చెల్లిస్తాయని" ప్రకటించి ఎన్నికల్లో నెగ్గడం కూడా జరిగింది. 20 జనవరి 2025 ప్రమాణ స్వీకార కార్యక్రమం నుంచి దాదాపు 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్లై సంతకాలు చేసి తన ట్రం(టెం)పరితనాన్ని ప్రపంచానికి పరిచయం చేసారు. అమెరికాలో తిష్టవేసిన అక్రమ వలసదారులంటూ కొందరిని గుర్తించి, అమానవీయంగా వారి కాళ్లకు, చేతులకు బేడీలు వేసి, అంతర్జాతీయ నేరస్తుల వలె వారి వారి దేశాలకు అమెరికన్ మిలటరీ విమానాల్లో తరలించడం లేదా డిపోర్టేషన్ కూడా చూస్తున్నాం. ఏ దేశమైనా తమ పౌరులను వెనక్కి తీసుకోవడానికి నిరాకరిస్తే ఆ దేశాల వస్తు దిగుమతులకు భారీగా "టారీఫ్లు" లేదా "సుంకాలు" విధిస్తామంటూ ఆంక్షల కొరడాతో తన అతి తెలివిని ప్రదర్శించి ఒప్పిస్తున్నారు. "అమెరికా ఫస్ట్" అంటూనే యూఎస్కు బంగారు భవిష్యత్తు ఇస్తానని, తన దేశ పౌరులను అధిక ధనవంతులుగా మార్చుతానని పలుమార్లు ప్రకటనలు కుమ్మరించారు.

అమెరికాకు నష్టం కలిగించే అన్ని దేశాల మెడలపై అధిక సుంకాల కత్తులను జులుపుతానని, భారత్తో సహా ఏ దేశాన్ని వదలనని బెదిరిస్తున్నారు. విదేశీ వస్తు దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తూ, అమెరికన్ పౌరులపై పన్ను భారాన్ని పూర్తిగా తగ్గిస్తానని, అసలు ఆదాయ పన్ను విధానాన్ని తొలగిస్తానని తన వీర ప్రతాపం చూపిస్తున్నారు. డిపోర్టేషన్ చేస్తున్న సైనిక విమానాలను అనుమతించేది లేదని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్న బ్రెజిల్, మెక్సికో, కొలంబియా, గ్వాటెమారా, హెూండూరస్, ఎల్సాల్వడార్ లాంటి దేశాలను "టారీఫ్" ఆంక్షల బెదిరింపులతో లొంగదీసుకోవడం జరుగుతుంది. చైనా వస్తువులపై కనీసం 10 శాతం సుంకం విధించడంతో పాటు మెక్సికో, కెనడా దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామని నిర్ణయించడంతో "ట్రంప్ టారీఫ్ సంక్షోభం"తో ప్రపంచ దేశాలు జగజగ వణుకుతున్నాయి.

నిజానికి ఒక దేశ వస్తు దిగుమతులపై విధించే టారీఫ్ లేదా సుంకం అనేది దేశీయ పన్నుగా మాత్రమే పరిగణించబడుతుంది. విదేశాల నుంచి అమెరికాకు చేరే ప్రతి వస్తువుపై దిగుమతి సుంకం లేదా టారీఫ్ అనే పన్నును అమెరికన్ వినియోగదారులు మాత్రమే చెల్లిస్తారని విశ్లేషిస్తున్నారు. అందుకే కాబోలు, అమెరికన్ పౌరులకై పన్నుల భారాన్ని తగ్గించేందుకు సుంకాలను పెంచుతున్నామని ట్రంప్ ప్రకటనలు చేస్తున్నారు. ఉదాహరణకు చైనాలో తయారై అమెరికాకు దిగుమతి అయిన ఒక కారు ఖరీదు %వి%50,000 అయితే దానిపై %వి%12,500 సుంకాన్ని దిగుమతి చేసుకున్న అమెరికన్ కంపెనీ (అమెరికా ప్రభుత్వానికి) మాత్రమే చెల్లిస్తుందని తెలుసుకోవాలి. ఇదే కారును అమెరికన్ వినియోగదారుడు కనీసం %వి%70,000 చెల్లించి కొనాల్సి వస్తుంది. అనగా %వి%50,000 ఖరీదైన కారును సుంకం విధించడంతో %వి%70,000లకు అమెరికా వినియోగదారుడే కొనడం వల్ల ట్రంప్ పెంచిన టారీఫ్ భారం దిగుమతి చేసిన దేశంపై (చైనా) కాకుండా దిగుమతి చేసుకున్న దేశంపై (అమెరికా) మాత్రమే పడుతుందని గమనించాలి. అనగా ట్రంప్ పెంచనున్నా టారీఫ్ ఆర్థిక భారం అమెరికా వినియోగదారులపై మాత్ర మే పడడంతో నేటి ట్రంప్ అమెరికన్లపై పన్నుల భారం ఉండదని తన పిడివాదాన్ని వినిపిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ టారీఫ్లను పెంచడం వల్ల ఆయా వస్తువుల ధరలు అమెరికాలో చుక్కలను చూస్తాయని, కొన్న వారికి పరోక్షంగా టారీఫ్ ఆర్థిక భార వాతలు పడతాయని హెచ్చరిస్తున్నారు. అమెరికా ఎగుమతి చేసే వస్తువులకు ఆ దేశాలు సుంకాలను పెంచవద్దని, ఆ హక్కు తమకు మాత్రమే ఉందని నేరుగానే ట్రంప్ చెబుతున్నారు.

గెలిచినా, ఓడినా తానదే పైచేయిగా ఉండాలనే తత్వం ట్రంప్ది మాత్రమే కాదు, అమెరికన్లది కూడా అని గత చరిత్ర రుజువు చేసింది, ప్రస్తుత ట్రంపరితనం చేస్తున్నది. అమెరికన్ డాలర్ను అంతర్జాతీయ ద్రవ్యంగా గుర్తించకపోతే లేదా అలాంటి ఆలోచనలు చేస్తే ఆ దేశాల అంతుచూస్తానని ఆర్థికంగా కండ బలిసిన అమెరికన్ ట్రంప్ ఆవేశపడుతున్నాడు. మేం ఏం చేసినా ప్రపంచ దేశాలు తలవంచుకొని వినాల్సిందే అంటూ ప్రత్యక్షంగానే హెచ్చరిస్తున్నారు 78 ఏండ్ల ట్రంప్. మేధో వలసలతో అన్ని దేశాల నుంచి సర్వోన్నత మేధావులను ఉచితంగా తమ దేశానికి రప్పించుకొని, పౌరసత్వం ఇస్తూ తను అగ్రరాజ్యంగా వెలుగొందుతున్న అమెరికా, ఒకవేళ వారందరినీ డిపోర్టేషన్ చేస్తే ట్రంప్ అమెరికా చుట్టు అజ్ఞానపు చీకట్లు కమ్ముకుంటాయని డొనాల్డ్ మరిచిపోయారు కాబోలు. నేడు ట్రంప్ చూపుతున్న టెంపరితనం ముదిరితే దాని మూల్యం వారే చెల్లించే రోజు కూడా రావచ్చని విశ్లేషణలు చేయడం జరుగుతున్నది.

## అమెరికా ఆర్థిక మూలాలను దెబ్బతీస్తున్న డీప్ సీక్

■ 1989న టియానన్మెన్ స్క్వేర్లో ఏమి జరిగిందో చెప్పని వైనం ■ చైనా ప్రభుత్వ సెన్సార్షిప్ అంతర్జాతీయ ఏఐ ఆకాంక్షలకు పెద్ద సవాలు ■ టెక్ స్టాక్లలో స్టాక్ మార్కెట్ అమ్మకాలను ప్రేరేపించించిన వైనం ■ నాస్డాక్ కాంపోజిట్ మార్కెట్ ప్రారంభ సమయంలో 3.4% పడిపోయిన తీరు ■ డీప్సీక్ ఏఐ లో అమెరికా సాంకేతిక ఆధిపత్యానికి చైనా సవాలు

**డాక్టర్. ముచ్చుకోట. సురేష్ బాబు,**
**9989988912**

డీప్సీక్ అనేది ఉచిత ఏఐ -ఆధారిత చాట్బాట్ పేరు, ఇది చాట్ జి పి టి లాగా కనిపిస్తుంది, అనుభూతి చెందుతుంది పనిచేస్తుంది. అంటే ఇది ఒకేలాంటి అనేక పనులకు ఉపయోగించబడుతుంది, అయితే దాని ప్రత్యర్థులతో పోలిస్తే ఇది ఎంత బాగా పనిచేస్తుందనేది చర్చనీయాంశం. గత సంవత్సరం చివర్లో విడుదలైన ఓపెన్ ఏఐ %శీ%1 మోడల్ వలె ఇది గణితం కోడింగ్ వంటి పనులలో శక్తివంతమైనది. %శీ%1 లాగా, ఆర్1 ఒక "తార్కిక" మోడల్. ఈ నమూనాలు క్రమంగా ప్రతిస్పందనలను ఉత్పత్తి చేస్తాయి, మానవులు సమస్యలు లేదా ఆలోచనల ద్వారా ఎలా తర్కించుకుంటారో అదే ప్రక్రియను అనుకరిస్తాయి. ఇది చాట్ జిపిటి కంటే తక్కువ మెమరీని ఉపయోగిస్తుంది, చివరికి పనులు చేయడానికి ఖర్చును తగ్గిస్తుంది.

అనేక ఇతర చైనీస్ ఏఐ మోడల్ల మాదిరిగానే - బైడు యొక్క ఎర్నీ లేదా బైట్డాన్స్ ద్వారా డౌబావో - రాజకీయంగా సున్నితమైన ప్రశ్నలను నివారించడానికి డీప్సీక్ శిక్షణ పొందింది.

ఉదాహరణకు 4 జూన్ 1989న టియానన్మెన్ స్క్వేర్లో ఏమి జరిగిందో బిబిసి యాప్ను అడిగినప్పుడు, చైనాలో నిషిద్ధ అంశం అయిన మారణహెూమం గురించి డీప్సీక్ ఎటువంటి వివరాలను ఇవ్వలేదు. "క్షమించండి, నేను ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేను. నేను సహాయకరమైన హాని చేయని ప్రతిస్పందనలను అందించడానికి రూపొందించబడిన ఏఐ సహాయకుడిని" అని సమాధానం ఇచ్చింది. చైనా ప్రభుత్వ సెన్సార్షిప్ అంతర్జాతీయంగా దాని ఏఐ ఆకాంక్షలకు ఒక పెద్ద సవాలు. కానీ డీప్సీక్ యొక్క బేస్ మోడల్ ఖచ్చితమైన మూలాల ద్వారా శిక్షణ పొంది, సెన్సార్షిప్ పరిచయం చేస్తున్నప్పుడు లేదా అదనపు భద్రత ద్వారా నిర్దిష్ట సమాచారాన్ని నిలిపివేసినట్లు కనిపిస్తుంది. దీన్ని చౌకగా చేయగలిగామని డీప్సీక్ చెబుతోంది - దీని వెనుక ఉన్న పరిశోధకులు శిక్షణ కోసం %వి%6 మిలియన్ (4.8 మిలియన్) ఖర్చయిందని పేర్కొన్నారు, ఇది జి పి టి -4 గురించి చర్చిస్తున్నప్పుడు ఓపెన్ ఏఐ బాస్ సామ్ ఆల్ట్మాన్ సూచించిన "%వి%100 మిలియన్లకు "లో కొంత భాగం. డీప్సీక్ వ్యవస్థాపకుడు ఎన్వీడియా ఏ100 చిప్ల స్టోర్ను నిర్మించాడని నివేదించబడింది, వీటిని సెప్టెంబర్ 2022 నుంచి చైనాకు ఎగుమతి చేయకుండా నిషేధించారు. కొన్ని అంచనాల ప్రకారం 50,000 - ఈ చిప్లను చౌకైన, తక్కువ అధునాతనమైన వాటితో జత చేయడం ద్వారా అతను ఇంత శక్తివంతమైన ఏఐ మోడల్ను నిర్మించడానికి దారితీసిందని నమ్ముతారు. డీప్సీక్ ఏఐ అసిస్టెంట్ అమెరికాలోని ఆపిల్ యాప్ స్టోర్లో అత్యధికంగా




డౌన్లోడ్ చేయబడిన ఉచిత యాప్గా మారిన రోజే, దానిపై "పెద్ద ఎత్తున హానికరమైన దాడులు" జరిగాయి, దీని వల్ల కంపెనీ రిజిస్ట్రేషన్లను తాత్కాలికంగా పరిమితం చేసింది. డీప్సీక్ దాని ఆర్ -1 మోడల్లకు శిక్షణ ఇవ్వడానికి ఓపెన్ఏఐ ఉపయోగించే దాని కంటే భిన్నమైన విధానాన్ని ఉపయోగిస్తుంది. శిక్షణలో తక్కువ సమయం, తక్కువ ఏఐ యాక్సిలరేటర్లు, అభివృద్ధి చేయడానికి తక్కువ ఖర్చు ఉంటుంది. డీప్సీక్ లక్ష్యం కృత్రిమ సాధారణ మేధస్సును సాధించడం, తార్కిక సామర్థ్యాలలో సంస్థ పురోగతి ఏఐ అభివృద్ధిలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. డీప్సీక్ రీజనింగ్ టాస్క్లపై దృష్టి సారించే పెద్ద-స్థాయి ఉపబల అభ్యాస విధానాన్ని ఉపయోగించింది. రివార్డ్ ఇంజనీరింగ్. పరిశోధకులు మోడల్ కోసం నియమ-ఆధారిత రివార్డ్ సిస్టమ్ను అభివృద్ధి చేశారు, ఇది సాధారణంగా ఉపయోగించే న్యూరల్ రివార్డ్ మోడల్లను అధిగమిస్తుంది. రివార్డ్ ఇంజనీరింగ్ అనేది శిక్షణ సమయంలో ఏఐ మోడల్ అభ్యాసానికి మార్గనిర్దేశం చేసే ప్రోత్సాహక వ్యవస్థను రూపొందించే ప్రక్రియ. స్వేదనం. సమర్థవంతమైన జ్ఞాన బదిలీ పద్ధతులను ఉపయోగించి, డీప్సీక్ పరిశోధకులు సామర్థ్యాలను 1.5 బిలియన్ పారామితులు కంటే చిన్న నమూనాలుగా విజయవంతంగా కుదించారు. అత్యవసర ప్రవర్తన నెట్వర్క్. డీప్సీక్ ఆవిర్భావ ప్రవర్తన ఆవిష్కరణ ఏమిటంటే, సంక్లిష్టమైన తార్కిక నమూనాలను స్పష్టంగా ప్రోగ్రామింగ్ చేయకుండా రీన్ఫోర్స్మెంట్ లెర్నింగ్ ద్వారా సహజంగా అభివృద్ధి చేయవచ్చని కనుగొన్నది.

అమెరికాలో ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతోంది, ఆందోళన పెంచుతోంది. డీప్ సీక్ ఆర్- 1 విడుదల అమెరికాలో ఆందోళన పెంచింది, టెక్ స్టాక్లలో స్టాక్ మార్కెట్ అమ్మకాలను ప్రేరేపించింది. జనవరి 27, 2025న, నాస్డాక్ కాంపోజిట్ మార్కెట్ ప్రారంభ సమయంలో 3.4% పడిపోయింది, ఎన్వీడియా 17% క్షీణించింది మార్కెట్ క్యాపిటలైజేషన్లో సుమారు 600 బిలియన్ల డాలర్లు ను కోల్పోయింది. డీప్సీక్ ఆర్ 1 మోడల్ను 6 మిలియన్ల డాలర్లు కంటే తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేసినట్లు పేర్కొంది. ఏఐ లో బిలియన్ల కొద్దీ పెట్టుబడి పెట్టిన అమెరికా టెక్ కంపెనీల వ్యాపార నమూనా వ్యయ అంతరాయం అమెరికాకు ఆందోళన కలిగిస్తుంది. డీప్ సీక్ కూడా ఓపెన్ ఏఐ కంటే వినియోగదారులకు చౌకగా ఉంటుంది.

అమెరికా నుండి అత్యధిక పనితీరు కలిగిన ఏఐ యాక్సిలరేటర్ జీపీయు చిప్ల ఎగుమతి చైనాకు పరిమితం చేయబడింది, పరిమితులు ఉన్నప్పటికీ సాంకేతిక విజయం. డీప్ సీక్ అత్యంత అధునాతన అమెరికా సాంకేతికతకు ప్రాప్యత లేకుండా ప్రముఖ ఏఐ అభివృద్ధి సాధ్యమని నిరూపించింది. యాజమాన్య సాంకేతికత అయిన ఓపెన్ ఏఐ కి భిన్నంగా, డీప్సీక్ ఓపెన్ సోర్స్ ఉచితం, ఏఐ సేవలకు నెలవారీ రుసుములను వసూలు చేసే అమెరికన్ కంపెనీల ఆదాయ నమూనాను సవాలు చేస్తుంది. భౌగోళిక రాజకీయ ఆందోళనలు. చైనాలో ఉన్నందున, డీప్సీక్ ఏఐ లో అమెరికా సాంకేతిక ఆధిపత్యాన్ని సవాలు చేస్తుంది.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కుంభమేళా తొక్కిసలాట దురదృష్టకరం

● ఆందోళన కలిగించే విషయం
● పిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు



దిల్లీ: కుంభమేళా తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ ఘటనకు సంబంధించి ఉత్తర్రప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ, దేశవ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది
ఉత్తర్రప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహా కుంభమేళా లో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ఉత్తర్రప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది ఇటీవల సుప్రీంలో పిల్ వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధానపరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్లో ప్రస్తావించారు.
దీనిపై యూపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ ఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతోందని, ఇదేతరహాలో ఓ పిల్ హైకోర్టులో దాఖలైందని సుప్రీంకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలు ఇచ్చింది.

# పార్లమెంటును కుదిపేసిన కుంభమేళా తొక్కిసలాట ఘటన

## పటిష్ఠ చర్యలు లేకపోవడం వల్లే తొక్కిసలాట జరిగిందన్న ప్రతిపక్షాలు

● విపక్షాల నిరసనలు.. చర్చ పెట్టాలని డిమాండ్ ● నిరాకరించిన స్పీకర్ విపక్షం సభ నుంచి వాకౌట్



న్యూఢిల్లీ : కుంభమేళాలో గత నెల 29న మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. పటిష్ఠ చర్యలు లేకపోవడం కారణంగానే తొక్కిసలాట జరిగిందని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇదే విషయాన్ని సోమవారం పార్లమెంట్లో విపక్షాలు లేవనెత్తాయి. ఉభయ సభలు ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్తోపాటు పలు పార్టీల ఎంపీలు పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. తొక్కిసలాటపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సభ సజావుగా సాగేలా చూడాలని లోక్సభ స్పీకర్ ఓం బిర్లా కోరినా ఎంపీలు తమ నిరసన కొనసాగించారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు.

**రాజకీయ పార్టీ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి**

ఈ సందర్భంగా ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా మాట్లాడుతూ.. కుంభమేళాలో ప్రాణాలు కోల్పోయిన వారి గురించి దేశం మొత్తం ఆందోళన చెందుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.
కుంభమేళా ఇదివరకు జరిగింది. ఇకపై కూడా జరుగుతుంది. కానీ పోయిన 30 మంది ప్రాణాలు తిరిగిరావు. దీనిపై అధికారంలో రాజకీయ పార్టీ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. దీనిపై సభలో కచ్చితంగా ర్చించాలి అని సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం పేర్కొన్నారు.

**మండిపడ్డ స్పీకర్ ఓం బిర్లా**

అయితే ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనపై లోక్సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఆ ఘటన గురించి ప్రస్తావించాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ నినాదాలు ఆగలేదు. దీంతో వారి నిరసనలను స్పీకర్ ఖండించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయొద్దని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక్కడ టేబుల్స్ విరగ్గొట్టేందుకు ప్రజలు మిమ్మల్ని గెలిపించలేదు. మీరు బల్లలు పగలగొట్టడానికే ఇక్కడికి వచ్చిఉంటే.. వాటిని ఇంకా గట్టిగా కొట్టండి అని అసహనం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల మధ్యే లోక్సభ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

**తొక్కిసలాట ఘటనపై కమిషన్ ఏర్పాటు**

తొక్కిసలాటకు దారితీసిన కారణాలు, పరిస్థితులను పరిశీలించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన న్యాయ కమిషన్ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ నెల రోజుల్లోపు విచారణ నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. దీంతోపాటు భవిష్యత్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వానికి ఈ ప్యానెల్ సిఫారసులు కూడా అందించనుంది.

**తొక్కిసలాటలో 30 మంది మృతి**

ప్రయాగ్రాజ్లో జరుగుతున్న కుంభమేళాకు ఈ నెల 29న మౌని అమావాస్య కారణంగా భారీగా జనం తరలివచ్చారు. అయితే తెల్లవారుజామున దాదాపు 2.30 గంటల ప్రాంతంలో తొక్కిసలాట జరిగి 30 మంది మృతిచెందారు. 60 మందికిపైగానే గాయపడ్డారు. వెంటనే స్పందించిన అధికారులు, సిబ్బంది క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించారు. ఘటనా స్థలానికి 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు 3 గంటల పాటు క్షతగాత్రుల తరలింపు ప్రక్రియ సాగింది. విపరీతమైన రద్దీ వల్ల చీకట్లో అక్కడున్న చెత్త డబ్బాలకు కాళ్లు తగిలి ఒకరిమీద ఒకరు పడడంతోనే తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. పుణ్యస్నానాల నిలిపివేత.. ఆపై పునరుద్ధరణ తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొన్ని గంటలపాటు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చాక అమృత స్నానాలను పునరుద్ధరించారు.

# మహా కుంభమేళాలో వసంత పంచమి

● అమృత స్నానం చేస్తోన్న భక్తులపై పూల వర్షం
● ఇప్పటికి దాదాపు 62 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు



ప్రయాగ్ : మహా కుంభమేళా అత్యంత అట్టహాసంగా కొనసాగుతోంది. ఇప్పటికే కోట్ల మంది భక్తులు, సాధువులు పవిత్ర త్రివేణి సంగమంలో స్నానాలాచరించారు. తాజాగా వసంత పంచమి సందర్భంగా మహా కుంభమేళాలో జరిగిన మూడవ గొప్ప 'అమృాఎత స్నానం'లో, త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం చేస్తోన్న సాధువులు, భక్తులపై హెలికాప్టర్ తో పూల రేకులను కురిపించారు. దీనికి సంబంధించిన విజువల్స్ ను మహా కుంభ్ అధికారిక ఎక్స్ ఖాతాలో వీక్షించవచ్చు.
వసంతి పంచమి సందర్భంగా ఇప్పటి వరకు దాదాపు 62 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అయితే రోజు ముగిసేరికి దాదాపు ఐదు కోట్ల మంది యాత్రికులు వస్తారని ఉత్తర్రపదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. అంతకుముందు జనవరి 29న మౌని అమావాస్యను పురస్కరించుకుని సంగం అంతా భక్తులు, సన్యాసులు, సాధువులతో కిక్కిరిసిపోయింది. పోలీసుల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ భక్తులు వివిధ ఘాట్ లలో స్నానాలు చేసి, సురక్షితంగా వెనుదిరిగారు.

**వసంత పంచమి కోసం భారీ ఏర్పాట్లు**

రోజురోజుకూ కుంభమేళాకు వెళ్లే వారి సంఖ్య రెట్టింపవుతోంది. మరీ ముఖ్యంగా అమృాఎత స్నానాలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా ఉండడంతో యూపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లతో పాటు కట్టుదిట్టమైన భద్రత కల్పించింది. యోగి ఆదిత్యనాథ్ తన అధికారిక నివాసంలోని వార్ రూమ్లో వసంత పంచమి రోజున సాగే 'అమృాఎత్ స్నాన్' గురించి ఉ.3.30 నుంటి నిరంతరం అప్డేట్ చేస్తూ, డీజీపీ, హోం ప్రిన్సిపల్ సెక్రటరీ హోం, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులకు అవసరమైన సూచనలు ఇస్తున్నారు. అధికారులు ఆదేశాలను పాటించాలని సీఎం ఈ సందర్భంగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాలనుసరించి వసంత్ పంచమి స్నానోత్సవం భక్తులకు సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాగా జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26న మహా శివరాత్రితో ముగుస్తుంది.

# ఢిల్లీ ఎన్నికల ప్రచారం హోరెత్తింది

● సీఈసీకి భాజపా ఏం ఆఫర్ ఇచ్చిందో..? నంటూ కేజ్రీవాల్ తీవ్ర వ్యాఖ్యలు
● ఆప్ పాలనలో దక్కింది చెత్త, విషపు నీరు మాత్రమే నని అమిత్ షా విమర్శలు



డిల్లీ: ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల సంఘం పనితీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. భాజపా నేతృాఎత్వంలోని కేంద్ర ప్రభుత్వం ముందు ఈసీ లొంగిపోవడం చూస్తుంటే స్వతంత్ర సంస్థ తన ఉనికిని పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తోందని అన్నారు. ఈ నెలాఖరుకు రిటైర్ అవుతున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్కుమార్ ( )కు భాజపా ఏ పదవిని ఆఫర్ చేసిందని ప్రశ్నించారు. ఏ గవర్నర్ పదవినో లేదా రాష్ట్రపతి పదవినో ఇస్తామని భాజపా ఆయనకు హామీ ఇచ్చి ఉంటుంది. అందుకే పదవీకాంక్షతో దేశ ప్రజాస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారు అని కేజ్రీవాల్ ఎన్నికల కమిషనర్పై ఆరోపణలు చేశారు. ఇకనైనా వ్యక్తిగత ప్రయోజనాలపై ఆలోచనలను వీడి చివరి కొద్ది రోజులైనా సీఈసీ తన విధులను న్యాయబద్ధంగా నిర్వర్తించాలని కోరుతున్నామన్నారు.
ఎన్నికలు సమీపిస్తుండడంతో భాజపా గూండాలు, ఆప్ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారని కేజ్రీవాల్ అన్నారు. ఇంత జరుగుతున్నా చర్యలు తీసుకోవడానికి దిల్లీ పోలీసులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాము దిల్లీ ప్రజల అభివృాఎద్ధికి పాటుపడుతూ నెలకు రూ.25,000 ఆదా చేస్తుంటే.. మరోవైపు ఇతర పార్టీలు దేశ రాజధానికి సమస్యలు సృాఎష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటింగ్ సమయంలో భాజపా ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా చర్యలు తీసుకునేందుకు వీలుగా తమ నేతలకు స్పై కెమెరాలు ఇస్తున్నామని కేజ్రీవాల్ పేర్కొన్నారు.
ఆప్ పాలనలో దేశ రాజధాని అభివృాఎద్ధిలో వెనకపడిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. వారి పాలనలో దిల్లీకి దక్కిన ఫలితం చెత్త, విషపు నీరు అని ఎద్దేవా చేశారు. ప్రజలకు సొంత నివాసాలను, మౌలిక సదుపాయాలను కల్పిస్తానని నమ్మించి కేజ్రీవాల్ అధికారంలోకి వచ్చారని అన్నారు. కానీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదని మండిపడ్డారు. తాను మాత్రం వేల కోట్ల ప్రజాధనంతో శ్కీమ్ హల్ నిర్మించుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లిన ఏకైక విద్యాశాఖ మంత్రిగా సిసోదియా చరిత్ర సృాఎష్టించారని అన్నారు. ఇటువంటి వారికి మళ్లీ అధికారం ఇస్తే దిల్లీ పూర్తిగా నాశనం అవుతుందని పేర్కొన్నారు. భాజపా అధికారంలోకి వస్తే.. దిల్లీని ప్రపంచస్థాయి రాజధాని నగరంగా మారుస్తామని హామీ ఇచ్చారు.
దిల్లీలో 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈక్రమంలో రెండుసార్లు గెలుపొందిన ఆప్.. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా.. దిల్లీలోనూ ఎలాగైనా పాగా వేయాలని ఆశిస్తోంది. దేశ రాజధానిలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కాగా నేటితో ప్రచారాల పర్వం ముగియనున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్షాలు పోటీపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నాయి.

# హస్తినలో ప్రచారానికి తెలుగు నేతల ఫైనల్ టచ్

● జేపీ అభ్యర్థుల తరపున ఏపీ సింఎం చంద్రబాబు ప్రచారం
● రంగంలో కేంద్రమంత్రి బండి సంజయ్ , ఎంపీలు ఈటల రాజేందర్ , డీకే అరుణ



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం క్లైమాక్సు చేరుకుంది. బీజేపీ అభ్యర్థుల తరవున పలువురు తెలుగు నేతలు ప్రచారం చేస్తున్నారు. తెలుగువాళ్లు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో వాళ్లు ప్రచారం చేశారు. తూర్పు ఢిల్లీ , షాంద్ర ప్రాంతాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం చేశారు. బండి సమక్షంలో బీజేపీలో చేరారు 30 మంది ఆప్ కార్యకర్తలు. మూడు రోజుల పాటు బీజేపీ అభ్యర్థుల తరవున బండి సంజయ్ ప్రచారం చేశారు.
ఢిల్లీలో దాదావు 8 లక్షల మంది తెలుగు ఓటర్లు ఉన్నారు. మూడు పార్టీల మధ్య టఫ్ ఫైట్ ఉంది. చాలా నియోజకవర్గాల్లో ఆప్ , బీజేపీ మధ్య హోరాహోరి ఫైట్ జరుగుతోంది. దీంతో ప్రతి ఓటు చాలా కీలకంగా మారింది. అందుకే అన్ని పార్టీలు ఏ అవకాశాన్ని చేజార్చుకోవడం లేదు. బీజేపీ అభ్యర్థుల తరవున ప్రచారం చేయాలని ఎన్డీఏ మిత్రపక్షాలను ప్రధాని మోదీ స్వయంగా ఆహ్వానించారు. మోదీ ఆహ్వానంపై ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేశారు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు. షాద్ర నియోజకవర్గంలో తెలుగు ఓటర్లతో మాట్లాడారు.
ఢిల్లీ నగరంలోని అన్నిప్రాంతాల్లో ఎన్డీఏ మిత్రపక్షాల నేతలు ప్రచారం చేస్తున్నారు. శ్రీనగర్, ఓంకార్ నగర్ ప్రాంతాల్లో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రచారం చేశారు. షాద్రలో సాయంత్రం గం. 7.00కు ఏపీ సీఎం చంద్రబాబు ప్రచారం చేస్తారు. బీజేపీ ఎంపీలు డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటల రాజేందర్ కూడా పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. రాజోరి గార్డెన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లతో ముచ్చటించారు ఎంపీ డీకే అరుణ.
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు న్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. బీజేపీ ఎంఎల్ఏ అభ్యర్థి అజయ్ మహావర్ ను గెలిపించాలని, ఢిల్లీలో బీజేపీ సర్కార్ ఏర్పాటు చేసి నరేంద్ర మోదీ గారికి మరింత బలం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ ప్రభుత్వం గురించి నేను కొత్తగా మీకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు ఈటల . ముఖ్యమంత్రిగా పనిచేసిన కేజ్రీవాల్ 16 నెలలు జైల్లో ఉన్నారని అన్నారు. ఢిల్లీలో 25 ఏళ్ళ తరువాత బీజేపీ గెలవబోతుందని జోస్యం చెప్పారు. మధ్యతరగతి ప్రజల కోసం ప్రధాని మోదీ బడ్జెట్లో వరాలు ప్రకటించారని ప్రశంసించారు. ఈ బడ్జెట్ చాలా గొప్పగా ఉందని , ఢిల్లీలో మధ్యతరగతి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# పనామా కాలువ తీసుకుంటాం

● పవర్‌ఫుల్ అప్డేట్ ఇచ్చిన ట్రంప్ ● త్వరలోనే దీనిపై ప్రకటన ఉంటుందని వెల్లడి
● బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలు



వాషింగ్టన్ : బాధ్యతలు చేపట్టకముందు నుంచే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలు దువ్విన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పనీ చేసేలాగే కన్పిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా పనామా కాలువ పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న ట్రంప్ .. త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణామాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలివ్వడం గమనార్హం.
పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది. అందుకే కాలువను తిరిగి తీసుకోవాలనుకుంటున్నాం. లేదా త్వరలోనే దీనికి సంబంధించి శక్తిమంతమైన చర్య ఉండబోతోంది అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు.

ట్రంప్ వాణిజ్య యుద్ధం!

ఇదిలాఉండగా.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే వాషింగ్టన్ తగిన చర్యలు తీసుకుంటుంది అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

చైనా డీల్ నుంచి వెనక్కి..

మరోవైపు చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి తాము వైదొలుగుతున్నట్లు పనామా అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ములినో నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్లో చేరేందుకు 2017లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పునరుద్ధరించబోమని ఆయన వెల్లడించారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేదంటే ఆ కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రాజుకుంది.

# కుల గణన సర్వే రిపోర్ట్ తప్పుల తడక

● బీసీ లెక్కలను తక్కువగా చూపారు ● అగ్ర కులాల జనాభాను ఎక్కువ చూపారు
● 2014 లో బీసీలు 51 శాతం ఉంటే 2024లో 46 శాతం ఎలా ఉంటారు ● కుల గణన పేరుతో కాంగ్రెస్ బిసిలను మోసం చేసింది ● బీసీ గణన ప్రభుత్వం పునర్ సమీక్షించాలి ● ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పిస్తాం
● బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ గణన తప్పులు తడుకగా ఉందని తెలంగాణ బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆరోపించారు. సోమవారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లెక్కలను తక్కువగా చూపారనీ, అగ్ర కులాల జనాభాను ఎక్కువ చూపారనీ అన్నారు. 2014 లో అప్పటి ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేస్తే బీసీ లు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఎలా ఉంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లలో భాగంగా బీసీ కులగలను చేపడితే తాము సంతోషించామని అయితే కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసిందని, బీసీ గణన ప్రభుత్వం పునర్ సమీక్షించాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర జరుగుతుందని ఆయన అన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలో కుల సర్వే చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. నిన్న తెలంగాణ ప్రభుత్వం కుల సర్వే డేటాను విడుదల చేసింది, ఇది సమగ్ర కుటుంబ సర్వే నివేదికతో పోల్చినప్పుడు వైరుధ్యాలతో నిండి ఉందన్నారు. సర్వే ప్రకారం బీసీ జనాభా 21,52,677 తగ్గిందని, ఎస్.సి. జనాభా 1,75,839 తగ్గిందని, ఎస్.టి జనాభా 1,03,641 పెరిగిందని, 4. ముస్లింలు 166050 తగ్గిందని తెలిపారు. అగ్ర కులాలు / ఓ.సి 15 89,955 పెరిగాయని, 2011 జనాభా లెక్కల్లో జనాభా 3.5 కోట్లు ఉండగా 2014లో జనాభా సమగ్ర కుటుంబ సర్వే 3,63,95,768 గా ఉన్నట్లు తెలిపారు. జనాభా లెక్కల ప్రకారం అంచనా వేసిన జనాభా సంవత్సరానికి 1% జనాభా వృాఎద్ధి రేటు ఆధారంగా అంటే సంవత్సరానికి 4 లక్షలు, 2024 నాటికి ఇది 3.5 కోట్లు + 52 = 4.02 కోట్లు అవుతుందన్నారు. సర్వే ప్రకారం 2024 జనాభా 35477554 + 3% సర్వేలో పాల్గొనని కుటుంబాల జనాభా కలిపితే (అంచనా) 10,64,326–36541880, ఇది 2014 జనాభాకు దగ్గరగా ఉంది అంటే జనాభా పెరగ లేదు నికర జనాభా నష్టం –4.02 కోట్లు – 3.65=37 లక్షలు, ఎ) బి.సి. ముస్లింలతో పోలిస్తే ఓ.సి. జనాభా 15.89 లక్షలు ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు.బి) మునుపటి సర్వేలో ఓ.సి జనాభా 11% ఉండగా ఇప్పుడు అది 15.79% అయింది, ఇ.డబ్ల్యు.ఎస్ ప్రయోజనాలను కాపాడటానికి ఇది జరిగి ఉండవచ్చు. లేదా ఇది కొంత డేటా ఎంట్రీ సమస్య కావచ్చునన్నారు. సి) వాస్తవ ఇ.డబ్ల్యు.ఎస్ పోటీ పరీక్ష లో ఓసి ల శాతం–అనుబంధం బి.సి. ప్రయోజనాల దృష్ట్యా డేటాను ప్రభుత్వం సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో అనేక కుటుంబాలను అధికారులు సంప్రదించకపోవడం, గతం సమగ్ర కులగణన సర్వేలో (2014) 51 శాతం ఉన్న హిందూ బిసి జనాభా ప్రస్తుతం 46 శాతానికి తగ్గటం ఇదే క్రమంలో గతంలో 8 శాతం ఉన్న హిందూ ఓసి జనాభా ప్రస్తుతం 13 శాతానికి ఎగబాకటాన్ని చూస్తే ఈ లెక్కలు పలు అనుమానాలకు దారి తీస్తున్నాయన్నారు. ఈ సందేహాలను నివృాఎత్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం గతంలో(2014) నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అధికారికంగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై స్పష్టతను తీసుకురావడానికి పునర్ సమీక్ష జరపాలన్నారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ మూలంగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, వారి జనాభా కంటే ఎక్కువగా రిజర్వేషన్లు అమలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఓసి జనాభా తన గుణంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ విషయమై తాము సర్వేను పునర్ సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు.

# కులగణన అధికారిక వివరాలు

● బీసీల రాజ్యాధికార సాధనకు తొలిమెట్టు ● బీసీల లెక్కలు అధికారికంగా వెల్లడించడాన్ని స్వాగతిస్తున్నాం ● బీసీల అవకాశాలను హరిస్తే ఏ పార్టీ అయినా కాలగర్భంలో కలవడం ఖాయం ● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : బీసీల రాజకీయ అవకాశాలను హరిస్తే ఏ రాజకీయ పార్టీ అయినా కాలగర్భంలో కలవక తప్పదని, అందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అతీతం ఏమీ కావని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ సోమవారం బాగ్లింగంపల్లిలోని కేంద్ర కార్యాలయం నందు నిర్వహించిన కమిటీ నియామక సమావేశంలో వెల్లడించారు.
తెలంగాణ ప్రభుత్వం వెల్లడించిన కుల గణన సర్వే వివరాలపై తమ సందేశాలను మీడియా ముఖంగా వెల్లడించారు . గతంలో టిఆర్ఎస్ సర్కార్ 2014లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఫలితాలను నేటికీ అధికారికంగా వెల్లడించకపోవడం ప్రజలను మభ్య పెట్టడమే అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో అనేక కుటుంబాలను అధికారులు సంప్రదించకపోవడం, గతం సమగ్ర కులగణన సర్వేలో (2014) 51 శాతం ఉన్న హిందూ బీసీ జనాభా, నేడు 46 శాతానికి తగ్గటం ఇదే క్రమంలో గతంలో 8 శాతం ఉన్న హిందూ జనాభా ప్రస్తుతం 13 శాతానికి ఎగబాకటాన్ని చూస్తే ఈ లెక్కలు పలు అనుమానాలకు దారి తీస్తున్నాయన్నారు. ఈ సందేహాలను నివృాఎత్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం గతంలో(2014) నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అధికారికంగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై స్పష్టతను తీసుకురావడానికి ప్రజా సంఘాలతో,రిటైర్డ్ న్యాయ నిపుణులతో,ప్రొఫెసర్లతో ఒక కమిటీని ఏర్పరిచి నిజా నిజాలను నెగ్గు తేల్చాలి అన్నారు. 2014 కులగణన సర్వే వివరాలను సైతం బహిర్గతం చేయాలి..ప్రభుత్వం రెండు నివేదికలతో కూడిన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత సర్వేతో పోలిస్తే 5 శాతం హిందూ బీసీల జనాభా తగ్గడం ఇంతే మొత్తంలో ఓసీల జనాభా పెరగడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు.గత సర్కార్ సర్వే వివరాలను బయట పెట్టకపోయినా, ప్రస్తుత ప్రభుత్వం ముందడుగు వేసి కుల గణన వివరాలను అధికారికంగా వెల్లడించడం అభినందనీయమని దాసు సురేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించాల్సి ఉన్న జాతీయ జన గణన మాత్రమే అధికారిక నిర్ణయాలకు మూలమని,అందుకు అవసరమైన బీసీ జనాభా గణనను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్వహించాలని లేని పక్షాన బీసీల రాజకీయ అవకాశాలను హరిస్తే ఏ పార్టీ అయినా కాలగర్భంలో కలవడం ఖాయం అని అభివర్ణించారు .. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ కమిటీని ఎన్నుకొని నియామక పత్రాలను అందజేశారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 ఫిబ్రవరి 2025






# ఏపీకి అంబులెన్సులు ఇచ్చిన 'సూద్ చారిటీ ఫౌండేషన్'

అమరావతి, ఫిబ్రవరి 3 : ఆరోగ్యం-సామాజిక సంక్షేమం విషయంలో సేవలు అందించే 'సూద్ చారిటీ ఫౌండేషన్'... రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణ కోసం నాలుగు అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు, సుదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా అంబులెన్సులు ఇచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం అత్యవసర వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆశయంలో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి కావడంపై ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాము అందించిన అంబులెన్సులతో ఆపదలో ఉన్నవారికి భరోసా లభిస్తుందని సోనూసూద్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు
# నిరంతర అభిప్రాయ సేకరణ

**● లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష ● పథకాల అమలులో ఏ స్థాయిలో కూడా సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదన్న సీఎం చంద్రబాబు**




అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలని, ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు. కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల స్పందన లో అసంతృప్తి వ్యక్తం చేసిన సదరు లబ్దిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు. వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని..అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సీఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే...గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సిఎం సూచించారు.

**రసాయన ఎరువుల వాడకం, పురుగు మందుల వినియోగం తగ్గించాలి...**

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై సమీక్ష సందర్భంగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంపై అధికారులతో సిఎం చర్చించారు. రాష్ట్రంలో పంటల సాగు విషయంలో రైతులను కొత్త సాగు పద్దతుల వైపు తీసుకువెళ్లాలని సిఎం సూచించారు. టెక్నాలజీ ఉపయోగాలు రైతులకు వివరించి..వారిని ప్రోత్సహించాలన్నారు. ఏపి పంటలకు ఎంత మొత్తంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు...వాటి ప్రభావం వంటి అంశాలపై సమాచారం సేకరించాలన్నారు.

మితిమిరిన స్థాయిలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించాలన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో విపరీతంగా పురుగు మందులు వాడడం వల్ల....క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిందని....ఇది ఎంతో ప్రమాదకరం అన్నారు. పురుగు మందులతో పాటు డ్రోన్ల ద్వారా లిక్విడ్ రూపంలో ఎరువులను పిచికారీ చేసే విధానాలను అమలు చేయాలన్నారు. తద్వారా తక్కువ ఎరువులు, పురుగు మందులతో సాగు సాధ్యం అవుతుందని సిఎం అన్నారు. ఈ విధానాల అమలుకు పంటలు, రైతులు, ప్రాంతాల వారీగా సమాచారం సేకరించి..వాటిని డాటా ఎనలటిక్స్ ద్వారా విశ్లేషించి రైతులకు సూచనలు చేయాలని సిఎం అన్నారు.

**ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలు పెట్టండి..**

ఉదయం 5 గంటలకు, 6 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలు పెట్టాల్సిన అవసరం లేదని సిఎం స్పష్టం చేశారు. ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలుపెట్టి...సాయంత్రం 6 లోగా పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. పింఛను పంపిణీ సక్రమంగా జరగాలన్నదే తన ఆలోచన అని....ఆ పేరుతో అనవసర నిబంధనలతో ఉద్యోగులను ఇబ్బందిపెట్టాల్సిన అవసరం లేదని సిఎం అన్నారు.

అయితే ఇదే సమయంలో ఇంటి వద్దనే పింఛను అనే విధానం పక్కాగా అమలు కావాలని సిఎం సూచించారు. ఇంటి వద్ద కాకుండా....పొలంలోనో, ఆసుపత్రిలోనో, ఇతర ప్రాంతంలోనో పింఛను పంపిణీ చేసినట్లు తేలితే... వాటికి గల కారణాలను విశ్లేషించాలన్నారు. ప్రజల నుంచి అభ్యంతరం లేనంత వరకు ఇలాంటి చోట్ల వెసులుబాటు కల్పించాలని సిఎం అన్నారు. అయితే పింఛను పంపిణీ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు...లబ్ధిదారులతో గౌరవంగా, సౌకర్యవంతంగా వ్యవహరించాలని సూచించారు.



# అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం

**● ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం ● ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశంలో మంత్రి నారా లోకేష్ ● స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ**

ఉండవల్లి: ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, యాజమాన్యాలతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం. పోటీ పడదాం.. అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైంది. విద్యాశాఖ మంత్రిగా నాపై పవిత్ర బాధ్యత ఉంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం. గత వైసీపీ ప్రభుత్వ అసమర్థత వలన లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలివెళ్లారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. కరిక్యులమ్ లో మార్పులు తీసుకురావడంతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాం. వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. పాఠశాల విద్యలో సంస్కరణలపై మేం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే ముందుకు వెళ్తున్నాం. నేను ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. వైసీపీ పాలనలో గందరగోళంగా మారిన విద్యావ్యవస్థను ఛాలెంజ్ గా తీసుకుని పనిచేస్తున్నాం. మేం చేయాలనే తపనతో ఉన్నాం. విద్యరంగంలో ప్రైవేటు, ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అందరం కలిసి విద్యా వ్యవస్థను బలోపేతం చేద్దాం. యువగళం పాదయాత్ర సమయంలో ఉపాధ్యాయుల సమస్యలు అనేకం నా దృష్టికి వచ్చాయి. పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం. ప్రైవేటు స్కూల్స్ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకుంటామని చెప్పారు.

**ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి...**

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలని కోరారు. క్యాంపస్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడంతో పాటు ఫైర్ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ ఎన్వోసీ, శానిటేషన్ సర్టిఫికెట్ మంజూరును సులభతరం చేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్లకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు గుర్తింపు ఇవ్వడంతో పాటు అర్హత లేని ఉపాధ్యాయులకు డీఎల్ ఈడీ చేయడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో రెండేళ్ల పాటు ప్రైవేటు స్కూల్ బస్సులు నిరుపయోగంగా ఉన్నాయని, వాటి కాలపరిమితి రెండేళ్లు పెంచాలని కోరారు. రాష్ట్రంలో తెలుగు మీడియం ప్రైవేటు పాఠశాలలు 150 వరకు ఉన్నాయని, వాటిని ఇంగ్లీషు మీడియంగా కన్వర్షన్ చేయాలని అభ్యర్థించారు. బడ్జెట్ స్కూల్స్ కు రుణ సదుపాయం కల్పించాలి. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కూడా ప్రతిభా పురస్కారాలు అందజేయాలి. ప్రైవేటు స్కూల్స్ ను కేటగిరైజ్ చేసే అంశాలన్ని పరిశీలించాలని సూచించారు.

ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి క్రీడల్లో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలి. పదో తరగతిలో తిరిగి గ్రేడింగ్ సిస్టమ్ ను తీసుకురావాలి. ఓపెన్ స్కూల్స్ కు కూడా గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలి. ముంపు మండలాల్లో ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. స్కూల్ బస్సుల విషయంలో పన్నుల భారాన్ని తగ్గించాలని కోరారు. ఆయా అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వేపాడ చిరంజీవితో పాటు వివిధ ప్రైవేటు స్కూల్స్ అసిసోయేషన్ ప్రతినిధులు, పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు.



# జగన్‌కు అధికారం ఇస్తే... రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు

**● ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి గెలుపుకు కూటమి నేతలు కృషి చేయాలి ● కోడ్ ముగియగానే మహిళలకు ఉచిత బస్, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ ● కూటమి ప్రభుత్వ కార్యక్రమాల్ని... మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి ● వైసీపీ అబద్ధాలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలి ● కూటమి నేతలు అలసత్వం లేకుండా అప్రమత్తతతో ఉండాలి ● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

అమరావతిపల్నాడు: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం జరిగింది. మంత్రి గొట్టిపాటి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమ పెన్షన్ల కోసం అత్యధిక వ్యయం చేస్తున్న రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. వందల కోట్ల రూపాయిలతో రోడ్ల నిర్మాణాలు, మరమత్తులు నిర్వహించామని వెల్లడించారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలతో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమానికి ఒక కొత్త నిర్వచనం చెప్పిందని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మహిళలకు ఉచిత బస్ పథకం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయడంతో పాటు మెగా డిఎస్సీ కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలన్నింటినీ ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని కూటమి నేతలకు, కార్యకర్తలకు మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.

**ఒక్క అవకాశంతో.. అంధకారంలోకి రాష్ట్రం...**

ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన జగన్ ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను అంధకారంలోకి నెట్టేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. ప్రజలు ఒకసారి జగన్ ను నమ్మి అధికారం కట్టబెడితే... రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను కూడా చెడుగా ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. నిజం నోరు దాటక ముందే అబద్ధం ఊరు దాటుతుందన్న సామెత... వైసీపీ విష ప్రచారాల విషయంలో నిజమవుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వ చర్యలతో వైసీపీ నేతలకు నిద్ర కూడా పట్టడం లేదన్నారు. మీడియా, సోషల్ మీడియాల సాక్షిగా వైసీపీ శ్రేణులు చేస్తున్న విష, చెడు ప్రచారాల విషయంలో కూటమి నేతలతో పాటు ప్రజలూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. వైసీపీ తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పి కొట్టేలా కూటమి నేతలు కూడా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి మరింత తీసుకు వెళ్లేలా ప్రచారం చేయాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో అతి విశ్వాసంతో ఎవ్వరూ అలసత్వం ప్రదర్శించవద్దని కూటమి నేతలకు మంత్రి హితవు పలికారు. వైసీపీ ఒకసారి అధికారం చేపట్టడం వల్ల జరిగిన తప్పుకు అన్ని విధాలా రాష్ట్రం ఎంతో నష్ట పోయిందన్నారు. మరోసారి ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా ఉండాలంటే కూటమి అభ్యర్థుల గెలుపుకు నేతలంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఇకపై జరగబోయే ప్రతి ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# మేజిస్ట్రేట్ ముందు తిట్టుకొన్న మోహన్ బాబు, మనోజ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదాలు చెలరేగాయి. ఆ క్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీమ సింగ్ ఎదుట మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ హాజరయ్యారు. దీంతో జిల్లా మేజిస్ట్రేట్ ఎదుట వారిద్దరు వాగ్వివాదానికి దిగారు. మెజిస్ట్రేట్ ఎదుట మంచు మనోజ్, మంచు మోహన్ బాబు పరస్పరం దూషణలకు దిగారు. మంచు మోహన్ బాబు ఫిర్యాదుతో ఇద్దరిని జిల్లా కలెక్టర్ విచారణకు పిలిచారు. ఆ క్రమంలో సోమవారం అంటే.. ఫిబ్రవరి 03వ తేదీ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు వీరిద్దరు హాజరయ్యారు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. జిల్లా కలెక్టర్ వారిద్దరిని రెండు గంటల పాటు విచారించారు. అయితే వచ్చే వారం మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని వారిద్దరిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు తల్లిదండ్రులు, వృద్ధులు సంరక్షణ చట్టం కింద తనకు భద్రత కల్పించాలంటూ జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే తన ఆస్తులను సైతం కాపాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆస్తి అంతా తాను కష్ట పడి సంపాదించిందని జిల్లా కలెక్టర్‌కు మోహన్ బాబు వివరించారు. అలాంటి ఈ ఆస్తిలో ఎవరి హక్కు లేదని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే తనకు సంబంధించిన ఆస్తిలో మంచు మనోజ్ ఉన్నారని.. అతడిని అందులోనుంచి ఖాళీ చేయించాలని కోరారు. అలాగే ఆ ఆస్తిని సైతం తనకు అప్పగించాలన్నారు. ఆ క్రమంలో మంచు మనోజ్‌కు, మోహన్ బాబుకు మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంత అర్ధాంతరంగా అక్కడి నుంచి మంచు మనోజ్ వెళ్లిపోయారు. దీంతో మరోసారి విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిర్ణయించారు. దాంతో వచ్చే వారం మరోసారి హాజరు కావాలంటూ జిల్లా కలెక్టర్.. మోహన్ బాబు, మంచు మనోజ్‌ను ఆదేశించారు..ఈ విచారణలో వారు చేసిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ పలు ప్రశ్నలు సంధించారు. అయితే తమ వద్ద ఉన్న పలు ఆస్తి సంబంధించిన డాక్యుమెంట్లను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు మోహన్ బాబు, మంచు మనోజ్ వేర్వేరుగా అందజేశారు. ఇటీవల మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదాలు చెలరేగాయి. దీంతో మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ మధ్య దూరం పెరిగింది. ఆ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు తనపై దాడి చేశారని.. తనకు, తన భార్య మౌనికకు ప్రాణ హాని ఉందంటూ మంచు మనోజ్.. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇది జరిగిన కొద్ది నిమిషాలకే అతడి తండ్రి మోహన్ బాబు.. రాచకొండ పోలీస్ కమిషనర్‌కు లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. తన కుమారుడు మంచు మనోజ్, అతడి భార్య మౌనిక ద్వారా తనకు ప్రాణ హాని ఉందంటూ ఆ ఫిర్యాదులో స్పష్టం చేశారు.

## డిప్యూటీ సిఎంతో
# బీసీ కమిషన్ సమావేశం

**● ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చ**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్‌లో డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పు మరియు ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ రంగు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క గారితో చర్చించడం జరిగింది.

వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రి గారితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బి సి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

# బాసరలో కిటకిట లాడుతున్న క్యూ లైన్లు, అక్షరాభ్యాస మండపాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిర్మల్ జిల్లాలోని బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తమ పిల్లలకు అక్షర శ్రీకార పూజలు కూడా జరిపిస్తున్నారు. పూజల కోసం భక్తులు క్యూలైన్లలో 3 గంటల నుంచి 5 గంటల సేపు వేచి చూడాల్సి వస్తోంది. వసంత పంచమి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లాలో ఉన్న ప్రసిద్ధ బాసర సరస్వతి ఆలయానికి భక్తులు పోటెత్తారు. జ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో వైభవంగా వసంత పంచమి వేడుకలు జరుగుతున్నాయి. అమ్మవారి దర్శనానికి వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. సోమవారం తెల్లవారు జాము 2 గంటల నుంచే క్యూలైన్లలో భక్తులు నిలుచున్నారు. క్యూ లైన్లు, అక్షరాభ్యాస మండపాలు కిటకిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మంత్రుల పర్యటనలు రద్దయ్యాయి. ప్రభుత్వం తరపున అధికారులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఆలయంలో కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పర్యవేక్షిస్తున్నారు. కాగా వసంత పంచమి వేళ నిర్మల్ జిల్లాలోని బాసర సరస్వతీ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. తమ పిల్లలకు అక్షర శ్రీకార పూజలు కూడా జరిపించుకున్నారు. పూజల కోసం భక్తులు క్యూలైన్లలో మూడు నుంచి 5 గంటల సేపు వేచి చూడాల్సి వచ్చింది. నిర్మల్, నిజామాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు కాలినడకన బాసర చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఏర్పాట్లు సరిపోకపోవడంతో అడుగడుగునా ఇబ్బందులు తలెత్తాయి. తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తగిన స్థాయిలో ఏర్పా టు చేయకపోవడంతో ఇక్కట్లు ఎదుర్కొన్నారు. సమాచార బోర్డులు, సహాయ కేంద్రాలు, హెల్ప్‌డెస్క్‌లు వంటివి ఏర్పాటు చేయకపోవడంతో ఏ క్యూలైన్ ఎటు వైపు ఉందో, ఎక్కడ ఏం జరుగుతుందో తెలియక భక్తుల్లో గందరగోళం నెలకొంది. వసంత పంచమి పండుగను ప్రత్యేకంగా జరుపుకుంటున్న భక్తులు, ముఖ్యంగా చిన్నపిల్లలు, అక్షరాభ్యాస పూజలో పాల్గొనడానికి భారీ సంఖ్యలో ఆలయానికి వచ్చారు. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది.

## రాష్ట్రంలో ఉప ఎన్నికలకు
# సిద్ధంగా ఉండాలి.. వేటు తప్పదా..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాజకీయాలు ప్రస్తుతం హాట్ హాట్‌గా మారుతున్నాయి. ఎందుకంటే తాజాగా బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కేటీఆర్ ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. అయితే ఆయన ఎందుకు అలా చెప్పారనే విషయాలను ఇక్కడ చూద్దాం..తెలంగాణలో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉప ఎన్నికల కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అయితే సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 10న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ జరగనున్న నేపథ్యంలో కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రమంలో రాజ్యాంగం నిర్దేశించిన చట్టం ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపుదారులను రక్షించడం అసాధ్యమని కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. దీంతో తెలంగాణలో ప్రస్తుతం ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం పెద్ద చర్చకు దారితీస్తుంది.

రాజ్యాంగం ప్రకారం, ఫిరాయింపు ఎమ్మెల్యేలు పార్టీ మారడం లేదా శాసనసభ నుంచి అనర్హత పొందడం అనేది కీలక అంశంగా మారింది. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఈనెల 10న సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతుందని కేటీఆర్ తెలిపారు. సుప్రీంకోర్టులో వచ్చే ఆదేశాలను బట్టి జవాబుదారీగా ఎటువంటి నిర్ణయం తీసుకోబ డినా, పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, తదుపరి ప్రయత్నాల కోసం చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ విచారణలో ముఖ్యంగా పార్టీ మారిన పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యర్థుల నుంచి ఎదురు దాడి ఎదుర్కొంటున్నారు. ఈ అంశం తెలంగాణలో ప్రస్తుతం రాజకీయ భవిష్యత్తుపై అనేక ప్రశ్నలను రేపుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వచ్చే పరిణామాలు, కొత్త వ్యూహా లను మరింత జాగ్రత్తగా అంచనా వేస్తుందని తెలుస్తోంది. గతంలో కూడా అనేక ఇతర రాజకీయ పార్టీల నేతలు.. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల్లో గెల్చిన తర్వాత పలు పార్టీలకు మారిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారిన ప్రతి సారీ కూడా ఈ పార్టీ ఫిరాయిం పుల అంశం తెరపైకి వస్తుంది. ఈ క్రమంలో ఈసారి సుప్రీంకోర్టు దీనిపై ఎలాంటి తీర్పు వెలువరిస్తుందో చూడాలి.

# తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు





డిల్లీ: తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివ రించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. "ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధి, లో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నా లజీ ఉంది. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చే స్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 50 నమో భారత్ ర్యాపిడ్ రైళ్లు, 100 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ధి పొందనున్నారు" అని కేంద్ర మంత్రి తెలిపారు.

**ఏపీలోని 73 స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నాం...**

ఏపీలో రైల్వేల అభివృద్ధికి రూ.9,417 కేటాయించాం. యూపీఏ హయాం కంటే 11 రెట్లు అధికంగా ఏపీకి నిధులు కేటాయించాం. ఏపీలో మొత్తం రూ.84,559 కోట్లతో వివిధ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. రాష్ట్రంలో కొత్తగా 1,560 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లు వేశాం. రైల్వే పనులు వేగంగా జరిగేలా అక్కడి సీఎం సహకరిస్తున్నారు. ప్రస్తుతం ఏపీలోని 16 జిల్లాల మీదుగా 8 వందే భారత్ రైళ్లు తిరుగుతున్నాయి. ఏపీకి మరిన్ని వందే భారత్ రైళ్లు కేటాయిస్తాం. అన్ని రైళ్లు 110 కి.మీ వేగంతో వెళ్లేలా ట్రాక్‌లు సిద్ధం చేస్తున్నాం. కొన్ని రూట్లలో 130 కి.మీ, 160 కి.మీ వేగంతో వెళ్లేలా ట్రాక్‌లు ఏర్పాటు చేస్తాం. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ సేవలు మరువలేనివి

**● జర్నలిస్టుగా సమాజానికి ఎనలేని సేవలు ● తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర ● నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన నేత ● ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ ఆసియా సాధన కోసం కృషి చేయాలని బ్రువరేజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ సంస్మరణ సభ సోమవారం సంగారెడ్డిలో జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాలు చెందిన ప్రముఖులు హాజరై ఆర్ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవి ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణకు జరిగిన నీటి వాటా అన్యాయంపై ఆర్ సత్యనారాయణ జర్నలిస్టుగా సమాజానికి అనులేని శివాల అందించాలని గుర్తు చేశారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన సీనియర్ జర్నలిస్ట్ కేసీఆర్ ఉద్యమ సహచరుడు ఆర్ సత్యనారాయణ ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నామన్నారు. సీనియర్ టిఆర్ఎస్ నాయకులు బీరయ్య యాదవ్ మాట్లాడుతూ ఆర్ సత్యనారాయణ జర్నలిస్టుగా సమాజానికి వినలేని సేవలందించారని గుర్తు చేశారు. ఆదివాసి హక్కుల కోసం పోరాటం చేసే సంస్థలు, వ్యక్తులపై టాడా కేసులు నమోదు చేస్తే ఆదివాసి ల పక్షాన పౌరహక్కుల సంఘాల నేతలను రప్పించి పోరాటాలు చేయించడంలో కీలక భూమిక పోషించారని అన్నారు. అదేవిధంగా అట్టడుగు స్థాయిలో ఉన్న వారు నిరక్షరాశులుగా ఉండకూడదంటూ ప్రతి ఒక్కరికి చదువు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అంటూ విద్యా వ్యాప్తి కోసం ఆర్ సత్యనారాయణ చేసిన కృషి ఎంతో గొప్పది. సమాజంలో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటు చేయించి నిరుపేదలకు ప్రభుత్వాలకు వారధిగా ఉండాలని ఎంతోమందిని ప్రోత్సహించిన ఘనత ఆర్ సత్యనారాయణది అని అన్నారు. టీపీటీఎఫ్ మాజీ అధ్యక్షుడు వై అశోక్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల పక్షాన సైతం నిలబడి వారి హక్కులు, అసంఘటిత కార్మిక పక్షపాతిగా జర్నలిస్టుగా తన వంతు బాధ్యత పోషించారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంస్థలతోపాటు జర్నలిస్టు సంఘాల్లో సైతం హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటాలకు మద్దతుగా నిలిచారు. ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారం మోపిన సమయాల్లో మేధావులను కూడగట్టి నిరసన కార్యక్రమాలు చేయించి ప్రజల పక్షాన నిస్వార్థంగా సీనియర్ జర్నలిస్ట్ ఆర్ సత్యనారాయణ నిలిచారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన అర్. సత్యనారాయణ పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావంలో ఆర్. సత్యనారాయణ సహకారం అందించారు. ఇటు జర్నలిస్టుగా అటు ఉద్యమకారునిగా ఆయన సేవలను గుర్తించిన కేసీఆర్ 2008 లో కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం వచ్చినప్పటికీ ఉద్యమానికి భూతం ఇవ్వాలని ఉద్దేశంతో తన పదవికి రాజీనామా చేసిన గొప్ప నాయకుడు అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కార్మిక నాయకులు చుక్కా రాములు, మండల శ్రీనివాస్, యాదగిరి, డాక్టర్ శ్రీహరి, జెడ్పిటిసి సాయికుమార్ ఎక్స్ ఎంపీపీ అశోక్ ఎక్స్ జెడ్పిటిసి మల్లా గౌడ్, నాయకులు రషీద్, నవాబ్ రచి రెడ్డి, కలింగ కృష్ణ, చంద్రమోహన్, చిట్టి, ఆర్ సత్యనారాయణ కుమారుడు ఆర్ నూతన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.333 కోట్లు.. వంద మంది యువతులే టార్గెట్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రిజం పబ్ కాల్పుల కేసులో నిందితుడు బత్తుల ప్రభాకర్ గురించి విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 3 వేల రూపాయల దొంగతనం నుంచి మొదలుపెట్టిన ప్రభాకర్.. ఒకేరోజు 3 లక్షలు, ఆపై 33 లక్షలు చోరీ చేయాలని టార్గెట్‌గా పెట్టుకుని మరీ దొంగతనాలకు పాల్పడ్డాడు. నేరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రూ.333 కోట్లు సంపాదించి ఆ తర్వాత నేరాలు మానేయాలని ప్రభాకర్ టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. 100 మంది యువతులతో సన్నిహితంగా ఉండాలని అతడు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. అలాగే ప్రభాకర్ చెస్ట్ మీద రెండు వైపులా పచ్చ బొట్లు ఉన్నాయి. కేవలం ఎనిమిదవ తరగతి వరకు చదివిన ప్రభాకర్.. చిన్ననాటి నుంచే దొంగతనాలకు పాల్పడ్డాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రభాకర్‌పై కేసులు ఉన్నాయి. బిట్టు, రాహుల్ రెడ్డి, సర్వేశ్వర రెడ్డి, రాజు వంటి మారుపేర్లతో హల్‌చల్ చేశాడు ప్రభాకర్. 3 వేల రూపాయల దొంగతనం నుంచి మొదలుపెట్టిన ప్రభాకర్.. ఒకేరోజు 3 లక్షలు, ఆపై 33 లక్షలు చోరీ చేయాలని టార్గెట్‌గా పెట్టుకుని మరీ దొంగతనాలకు పాల్పడ్డాడు. ఛాతి మీద 3 నెంబర్ టాటూ వేయించుకున్నాడు. నార్సింగ్‌లోని గేటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న ప్రభాకర్.. ఒరిస్సాకు చెందిన యువతితో సహజీవనం చేస్తున్నాడు.

సూర్య

కలర్స్

LIFE IS A RAINBOW

features@suryaa.com

సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 ఫిబ్రవరి 2025




# ప్రపంచంపై పెద్దన్న వాణిజ్య యుద్ధం

## కార్యనిర్వాహక ఉత్తర్వులపై తాజాగా సంతకం

## ట్రంప్ వేస్తున్న సుంకాలతో ధరల మోత షురూ

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్య రంగంలో భారీ సుంకాలతో యుద్ధానికి తెరలేపారు. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచే ట్రంప్ ప్రపంచ దేశాలకు సుంకాలు పెంచుతానని హెచ్చరిస్తూ ఉన్నారు. ప్రెసిడెంట్ పదవి చేపట్టిన తరువాత ఆ స్వరం ఇంకా పెంచారు. చెప్పినట్లుగానే పొరుగు దేశాలైన మెక్సికో, కెనెడాలతోపాటు చైనాపై కూడా సుంకాల కొరడాను ఝుళిపించారు. మెక్సికో, కెనెడా నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై 25 శాతం సుంకం, చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై తాజాగా సంతకం చేశారు. ఈ చర్యల వల్ల అమెరికాలోకి ఫెంటానిల్ డ్రగ్స్ అక్రమ రవాణా, అక్రమ వలసలను అడ్డుకోవడమే తన లక్ష్యమని ట్రంప్ ప్రకటించారు. చైనా, మెక్సికో, కెనెడా దేశాలు అమెరికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశాలు కావడం గమనార్హం. ట్రంప్ చెప్పినంత పని చేయడంతో ఉలిక్కిపడిన కెనెడా, మెక్సికో ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్నాయి.**

కెనెడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో, అమెరికా ఉత్పత్తులపై తాము కూడా 25% సుంకం విధిస్తామని ప్రకటించారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్బామ్ కూడా వాషింగ్టన్పై ప్రతీకార సుంకాలు విధించేందుకు సిద్ధమని తెలిపారు. చైనా అమెరికాపై ప్రపంచ వాణిజ్య సంస్థ లో ఫిర్యాదు చేస్తామని ప్రకటించింది. ట్రంప్ చర్య వల్ల అక్రమ వలసలు, ఫెంటానిల్ రవాణా కట్టడయ్యే అవకాశాలు ఎంతమేరకు ఉన్నాయన్నది పక్కన పెడితే, ఈ వాణిజ్య యుద్ధం వల్ల ద్రవ్యోల్బణానికి రెక్కలొచ్చే ముప్పు ఎదురవుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నిత్యావసరాల ధరలు మరింత పెరిగి, అమెరికన్ల జీవనం కష్టతరమవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇతర దేశాలు కూడా ప్రతీకార చర్యలకు దిగితే, ఈ వాణిజ్య యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉంది.

అమెరికన్లను ఉద్దేశించి ట్రూడో భావోద్వేగ ప్రసంగం, ప్రతీకార సుంకం ట్రంప్ తాజా చర్యపై కెనెడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో విచారం వ్యక్తం చేశారు. అఫ్ఘానిస్తాన్లో అమెరికా సైన్యానికి మద్దతుగా కెనెడా సైన్యం కూడా పోరాడిన సంగతి గుర్తుచేశారు. అగ్నిపర్వతాలు బద్దలైన వేళ, హరికేన్ల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో అమెరికాకు అండగా కెనెడా నిలిచిందని తెలిపారు. తాము చేసిన సాయానికి ఇదే ప్రతిఫలమా అని ప్రశ్నించారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఆల్కహాల్, పండ్లు సహా 15,500 కోట్ల డాలర్ల విలువైన ఉత్పత్తులపై కెనెడా కూడా 25% సుంకం విధించనున్నట్లు ప్రకటించారు. ఇందులో 3 వేల కోట్ల డాలర్ల విలువైన ఉత్పత్తులపై మంగళవారం నుంచి, మిగిలినవాటిపై 21 రోజుల తర్వాత సుంకం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఆల్కహాల్, దుస్తులు, బూట్లు, గృహోపకరణాలు, ఫర్నిచర్ వంటి పలు ఉత్పత్తులు ఈ సుంకం పరిధిలోకి వస్తాయని చెప్పారు.

**తలవంచేది లేదు: మెక్సికో అధ్యక్షురాలు షీన్బామ్ :** ట్రంప్ చర్యపై మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్బామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేర ముఠాలకు మెక్సికో ప్రభుత్వం అండగా నిలుస్తోందని ట్రంప్ చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. స్వదేశీ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అమెరికాపై ప్రతీకార చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిని ఆదేశించినట్లు తెలిపారు. అమెరికాలో ఫెంటానిల్ వాడకాన్ని నియంత్రించాలన్నది ట్రంప్ ఉద్దేశమైతే, దేశీయంగా తగిన చర్యలు తీసుకోవాలే తప్ప, ఇతర దేశాలపై సుంకాలు విధించడం సరికాదని విమర్శించారు. మెక్సికో ఎప్పుడూ తలవంచబోదని స్పష్టం చేశారు. మరోవైపు, కెనెడాలోని బ్రిటిష్ కొలంబియా ప్రావిన్సులో ప్రభుత్వ దుకాణాల నుంచి అమెరికా ఆల్కహాల్ బ్రాండ్లను తొలగించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

**భారతదేశంపై ప్రస్తుతానికి సుంకాలు లేవు :** ట్రంప్ ఇంతకాలం సుంకాలు విధిస్తానని చెబుతూ వచ్చిన దేశాలలో భారత్ కూడా ఉంది. అయితే ప్రస్తుతానికి ఆయన ఇండియా నుంచి అమెరికా చేసుకునే దిగుమతులపై సుంకాలు పెంచలేదు. ఇటీవలే ఆయన బ్రిక్స్ దేశాలపై సుంకాలు, ఆంక్షలు విధించే అవకాశముందని కూడా చెప్పారు. బ్రిక్స్ దేశాలలో చైనా, భారత్, రష్యా, బ్రెబిల్ ప్రధానమైనవి. అయినప్పటికీ భారతదేశంపై చర్యలు తీసుకోలేదు. దీనికి కారణం లేకపోలేదు. త్వరలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఆ తరువాత ట్రంప్ కూడా భారత్ క విచ్చేయనున్నారు. బ్రిక్స్ దేశాలలో ట్రంప్ సుంకాల బెదిరింపులకు స్పందించిన ఒకే ఒక్క దేశం భారత్. అమెరికా డాలర్ కు వ్యతిరేకంగా బ్రిక్స్ దేశాలు కొత్త కరెన్సీ తీసుకొస్తే చర్యలు చేపడతానని ట్రంప్ బెదిరించడంతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ.. అమెరికా డాలర్కు పోటీగా ఎటువంటి కరెన్సీని తీసుకొచ్చే యోచన తమకు లేదని.. ప్రపంచ వాణిజ్యానికి డాలర్ ఎంతో అవసరమని చెప్పి ట్రంప్ ఆవేశ ప్రభావం భారత్ పై రాకుండా నిలువరించారు.

**ప్రపంచంపై సుంకాల ప్రభావం.. :** ట్రంప్ సుంకాల జాబితా మరిన్ని దేశాలు చేరే అవకాశం ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే ఇతర దేశాలు కూడా కెనెడా లాగే ప్రతీకార సుంకాలు విధిస్తాయి. అప్పుడు ఈ వాణిజ్య యుద్ధం వల్ల దిగుమతి వస్తువుల ధరల విపరీతంగా పెరిగిపోయి ప్రజలు ఆ భారాన్ని మోయాల్సి వస్తుంది.

### అమెరికన్లపై ధరల మోత

ట్రంప్ ఉత్తర్వుపై అమెరికన్లలోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ చర్యల వల్ల దేశంలో ఇంధన ధరలు పెరిగే ముప్పుందని అమెరికా పెట్రోలియం ఇన్స్టిట్యూట్ హెచ్చరించింది. అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా ట్రంప్ చర్యను విమర్శించింది. ఈ వాణిజ్య యుద్ధం వల్ల అమెరికా ఆర్థిక వృద్ధి మందగించే అవకాశం ఉందని యేల్ యూనివర్సిటీలోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషించింది. ఎన్నికల ప్రచారంలో నిత్యావసరాలు, గ్యాసోలిన్, వాహనాలు, ఇళ్ల ధరలు తగ్గిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. కానీ ఈ వాణిజ్య యుద్ధం వల్ల ధరలు పెరిగే ముప్పు ఎదురవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ ఉత్తర్వును డెమోక్రాట్లు తప్పుబట్టారు. అయితే, దేశ భద్రత గురించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ చర్యల ద్వారా నిలబెట్టుకున్నట్లు ట్రంప్ మద్దతుదారులు చెబుతున్నారు. యురోప్ యూనియన్ (%జుఖ%) నుంచి దిగుమతి అయ్యే కంప్యూటర్ చిప్స్, ఉక్కు, చమురు, సహజ వాయువు, రాగి, ఔషధాలపై కూడా సుంకాలు విధించే అవకాశం ఉందని ట్రంప్ సూచించారు..






### ట్రంప్ సుంకాలపై చైనా చర్యలు

ట్రంప్ చర్యపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండిపడింది. ఈ చర్యను ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔెూ%)లో సవాలు చేస్తామని ప్రకటించింది. తమ దేశ ప్రయోజనాలు మరియు హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఇతర దేశాలను సుంకాలతో బెదిరించకుండా, ఫెంటానిల్ వంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా సలహా ఇచ్చింది.

**ఆందోళన అక్కర్లే :** భారత్ తయారీ కేంద్రంగా ఉండాలని తాము కోరుకుంటున్నామని, ట్రంప్ నిర్దేశించిన సుంకాలపై ఎలాంటి ఆందోళన చెందడం లేదని.. కేంద్ర మంత్రి తెలిపారు. సేవల రంగంలో బలంగా ఉన్నామన్నారు. సాఫ్ట్ వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టెమ్ ఆధారిత పరిశోధనల పరంగా భారత్ స్వదేశీ సామర్థ్యాన్ని కలిగి ఉందని.. భారత్ బలాలేంటో మనకు తెలుసన్నారు. భారత్ లో అందుబాటులో లేని ఉత్పత్తులను మనం దిగుమతి చేసుకోవాలని.. వాటిపై అధిక టారిఫ్ విధించి ఇండియాలోకి రాకుండా ఆపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. భారత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందన్నారు ట్రంప్ టారిఫ్ వార్ ప్రభావం భారత్ పై ఎలా ఉండనుంది? అనే ప్రశ్నకు నిర్మలా సీతారామన్ సమాధానమిస్తూ.. "దేశ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. ఏమి జరుగుతుందో మాకు తెలియదు. కానీ మీరు ఒక సందర్భోచిత అంశాన్ని లేవనెత్తారు. మెక్సికోపై, కెనడాపై, చైనాపై ఏది విధించినా అని మనపై ప్రభావం చూపుతుందా.. అంటే అది పరోక్షంగా మనపై ప్రభావం చూపవచ్చు. అది ఏ స్థాయిలో ఉండనుందో ప్రస్తుతానికి అంచనా వేయలేం. అత్యంత అప్రమత్తతతో పరిస్థితులను గమనిస్తున్నాం."అని ఆమె అన్నారు. ఇతర దేశాలపై ముఖ్యంగా ప్రపంచ వాణిజ్య డైనమిక్స్లో విధించిన సుంకాల నుంచి పరోక్ష ప్రభావాలు ఉండవచ్చు, భారత్ అప్రమత్తంగా ఉండి తదనుగుణంగా మారుతుందని ఆర్థిక మంత్రి చెప్పారు.






### ఇంధన ఉత్పత్తులపై 10 శాతం సుంకం

ట్రంప్ తాజా సుంకాలు విధించేందుకు వీలుగా ముందు జాతీయ ఆర్థిక అత్యవసర స్థితిని ప్రకటించారు. ఆ తర్వాత, అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం ప్రకారం తన అధికారాలను ఉపయోగించుకుని కెనెడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై అసాధారణ సుంకాలు విధించారు. ఈ సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయి. "అమెరికన్లను రక్షించడానికి ఈ సుంకాలు అవసరం. ఫెంటానిల్ అక్రమ తయారీ, ఎగుమతిని అడ్డుకోవడానికి మెక్సికో, కెనెడా, చైనాలపై ఒత్తిడి పెంచడమే ఈ చర్యల లక్ష్యం" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' అకౌంట్ లో పేర్కొన్నారు. కెనెడా నుంచి దిగుమతి అయ్యే సహజ వాయువు, చమురు, విద్యుత్తుపై మాత్రం 10% సుంకం మాత్రమే విధించనున్నట్లు ట్రంప్ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఏ దేశమైనా ప్రతీకార చర్యలకు దిగితే, సుంకాలను మరింత పెంచేందుకు వీలుగా ఈ ఉత్తర్వులో ప్రత్యేక నిబంధనను చేర్చారు. ఈ చర్యల వల్ల అమెరికన్లు కొంత ఇబ్బంది పడే అవకాశం ఉందని ట్రంప్ ఆదివారం పేర్కొన్నారు. అయితే, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా నిలబెట్టడానికి ఈ ఇబ్బందులను తట్టుకోక తప్పదని వ్యాఖ్యానించారు.



## అదరగొట్టిన సాత్విక్ - చిరాగ్ శెట్టి.. ఫైనల్స్ దూసుకెళ్లిన జోడీ

ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్ 750 టోర్నీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో భారత జోడీ సాత్విక్సాయిరాజ్ రాంకి రెడ్డి-చిరాగ్ శెట్టి ఫైనల్స్ దూసుకెళ్లి అదరగొట్టారు. మరోవైపు లక్ష్య సేన్ మాత్రం నిరాశ పరిచారు.

ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్ 750 టోర్నీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో భారత జోడీ సాత్విక్సాయిరాజ్ రాంకి రెడ్డి -చిరాగ్ శెట్టి ఫైనల్స్ దూసుకెళ్లి అదరగొట్టారు. ఈ క్రమంలో పారిస్లో జరిగిన మ్యాచులో కొరియాకు చెందిన కాంగ్-మిన్-హ్యూక్, సియో-సెయుంగ్-జే జంటపై 21-13, 21-16 తేడాతో విజయం సాధించారు. అయితే ఈ ఏడాదిలో వీరిద్దరికి ఇది వరుసగా మూడో ఫైనల్ కాగా ఈ టోర్నీలో ఇది మూడోసారి కావడం విశేషం. దీంతో ఈ జోడీ తమ పతకాలను ఖాయం చేసుకున్నారు.:

మరోవైపు ఈ టోర్నీ పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో భారత ఆటగాడు లక్ష్య సేన్ థాయ్లాండ్ చెందిన కున్లావుట్ వితిద్సర్న్ చేతిలో ఓడిపోయాడు. గంటా 18 నిమిషాల వ్యవధిపాటు కొనసాగిన మ్యాచులో 20-22, 21-13, 21-11 తేడాతో లక్ష్య సేన్ ఓటమి చెందాడు.

# అత్యుత్తమ జట్టులో నలుగురు భారత మహిళా ప్లేయర్లు

### మహిళల అండర్-19 ప్రపంచకప్ టోర్నీ ఆటగాళ్ల తో ఐసీసీ జట్టు ప్రకటన



: మహిళల అండర్-19 ప్రపంచకప్ లో భారత్ వరుసగా రెండోసారి ఛాంపియన్గా అవతరించింది. రెండేళ్ల కిందట తొలి ట్రోఫీని దక్కించుకున్న టీమ్ఇండియా .. రెండోసారి కూడా కప్పును నిలబెట్టుకుంది. అప్రతిహత విజయాలతో ఫైనల్కు దూసుకొచ్చిన భారత్.. ఫైనల్లో దక్షిణాఫ్రికాను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. టోర్నీ ఆరంభం నుంచి ఇటు బ్యాటుతో, అటు బంతితో చెలరేగిపోతున్న తెలుగమ్మాయి గొంగడి త్రిష.. ఫైనల్లో (44 నాటౌట్బీ 33 బంతుల్లో 8ఐ4) సూపర్ ఇన్నింగ్స్ ఆడింది. బౌలింగ్లో 3 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచింది. 309 పరుగులతో టోర్నీ టాప్స్కోరర్గా నిలవడమే కాక.. 7 వికెట్లు కూడా తీసిన త్రిష నే 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డు కూడా వరించింది. ఈక్రమంలో టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాళ్లతో ఐసీసీ జట్టును ప్రకటించింది. టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్లో నలుగురు భారత ప్లేయర్లకు చోటు దక్కింది. త్రిషతోపాటు జి.కమలిని, ఆయుషి శుక్లా, వైష్ణవిశర్మ ఈ టీమ్కు ఎంపికయ్యారు. టోర్నీలో 11 వికెట్లు పడగొట్టిన సౌతాఫ్రికా క్రికెటర్ కైలా రేనెకే కెప్టెన్గా మొత్తం 12 మందితో టీమ్ను ప్రకటించింది ఐసీసీ.

ఐసీసీ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ - మహిళల అండర్-19 ప్రపంచకప్ 2024

1. గొంగడి త్రిష (భారత్) - పరుగులు: 309, సగటు: 77.25, స్ట్రైక్ రేట్: 147.14, టాప్ స్కోర్: 100 నాటౌట్
2) జెమ్మా బోథా (దక్షిణాఫ్రికా) - పరుగులు: 105, సగటు: 26.25, స్ట్రైక్-రేట్: 123.52, టాప్ స్కోర్: 37
3) దేవినా పెర్రిన్ (ఇంగ్లాండ్) - పరుగులు: 176, సగటు: 35.20, స్ట్రైక్ రేట్: 135.38, టాప్ స్కోర్: 74
4) జి.కమలిని (భారత్) - పరుగులు: 143, సగటు: 35.75, స్ట్రైక్ రేట్: 104.37, టాప్ స్కోర్: 56 నాటౌట్
5) కావోయిమ్హే బ్రే (ఆస్ట్రేలియా) - పరుగులు: 119, సగటు: 29.75, స్ట్రైక్ రేట్: 96.74, టాప్ స్కోర్: 45
6) పూజ మహతో (నేపాల్) - పరుగులు: 70, సగటు: 23.33, స్ట్రైక్ రేట్: 51.85, టాప్ స్కోర్: 70బీ వికెట్లు: 9 బెస్ట్: 4/9
7) కైలా రేనెకే (కెప్టెన్) (దక్షిణాఫ్రికా) - వికెట్లు: 11, ఎకానమీ: 4.14, బెస్ట్: 3/2
8) కేటీ జోన్స్ (వికెట్కీపర్) (ఇంగ్లండ్) - ఔట్లు: 9, (క్యాచ్లు: 2, స్టంపౌట్లు: 7)
9) ఆయుషి శుక్లా (భారత్) - వికెట్లు: 14, సగటు: 5.71, ఎకానమీ: 3.01, బెస్ట్: 4/8
10) చమోడి ప్రబోధ (శ్రీలంక) - వికెట్లు: 9, సగటు: 6.33, ఎకానమీ: 3.80, బెస్ట్: 3/5
11) వైష్ణవి శర్మ (భారత్) - వికెట్లు: 17, సగటు: 4.35, ఎకానమీ: 3.36, బెస్ట్: 5/5
12) న్థాబిసెంగ్ నిని (దక్షిణాఫ్రికా) - వికెట్లు: 6, సగటు: 7.33, ఎకానమీ: 4.00, బెస్ట్: 3/4

# ప్రపంచ చాంపియన్ గుకేశ్ అనూహ్య ఓటమి

### టై బ్రేక్లో ప్రజ్ఞానంద విజయం



ప్రతిష్టాత్మక టాటా స్టీల్ చెస్ మాస్టర్ టోర్నీని ప్రజ్ఞానంద కైవసం చేసుకున్నాడు. తాజాగా జరిగిన పోటీలో ప్రపంచ చాంపియన్ గుకేశ్ పై 2-1తో టై బ్రేక్లో విజయం సాధించాడు. దీంతో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ టోర్నీ గెలిచిన భారతీయునిగా రికార్డుల్లోకి ఎక్కాడు. ఇటీవలే ప్రపంచ చాంపియన్షిప్ గెలిచిన గుకేశ్.. ఈ టోర్నీలో మాత్రం సత్తా చాటలేకపోయాడు. నిజానికి లీగ్దశ ముగిసేసరికి ఇరువురు 8.5 పాయింట్లతో టాప్ప్లేస్లో నిలిచారు. దీంతో ఇరువురి మధ్య టై బ్రేక్ అనివార్యమైంది. అంత కుముందు తమ చివరి గేమ్ అయిన 13వ గేమ్ లో ప్రజ్ఞానంద, గుకేశ్ ఓడిపోయారు. తెలుగు ప్లేయర్ అర్జున్ ఎరిగైసి చేతిలో గుకేశ్, జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ చేతిలో ప్రజ్ఞానం ద పరాజయం పాలయ్యారు. ప్రజ్ఞానంద, గుకేశ్ టాప్ లో ఉం డటంతో ఇరువురి మధ్య విజేతను తేల్చడానికి టై బ్రేక్ ను నిర్వహించారు.

**తొలి గేమ్ లోనే ఆధిపత్యం..** ఇక టైబ్రేక్ లో ఇరువురు ప్లేయర్లు సర్వశక్తులు ఒడ్డి పోరాడారు. అయితే చకచకా పావులు కదిపిన ప్రజ్ఞా నంద తొలి గేమ్ ను కైవసం చేసుకున్నాడు. ఇక రెండో గేమ్ లో తేరుకున్న గుకేశ్.. కీలకదశలో సత్తా చాటి మ్యాచ్ ను సమం చేశాడు. మ్యాచ్ ను నిర్ణయించే మూడో గేమ్ లో కీలకదశలో గుకేశ్ తడబడటంతో ప్రజ్ఞానందకు విజయం ఖాయమైంది. దీంతో తొలిసారి ఈ టైటిల్ ను ప్రజ్ఞానంద గెలిచాడు. గతంలో 2003, 2004, 2006లో మూడుసార్లు ఆనంద్ ఈ టోర్నీని గెలిచాడు. అంతకుముందు హూగేవెన్స్ టోర్నీని కూడా 1989, 1998లో ఆనంద్ గెలిచాడు. మ్యాచ్ గెలిచాక ప్రజ్ఞానం ద ఆనందం వ్యక్తం చేశాడు. 13వ గేమ్ లో విన్సెంట్ పై స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించలేకపోయానని పేర్కొన్నాడు. అయితే గుకేశ్ ను ఓడించి, తనకు టై బ్రేక్ లో అవకాశం కల్పించిన తెలుగు ప్లేయర్ అర్జున్ కు ఈ సందర్భంగా ప్రజ్ఞానంద థాంక్స్ చెప్పాడు. ఎట్టకేలకు ఈ టోర్నీని గెలుపొందడం సంతోషంగా ఉందని 19 ఏళ్ల ప్రజ్ఞానంద పేర్కొన్నాడు. నిజానికి ఈ టోర్నీని గెలవాలని బలంగా భావించానని, అయితే ఈక్రమంలో ఒత్తిడికి గురికాలేదని చెప్పుకొచ్చాడు.

**కన్నీళ్లు పెట్టుకు న్న గుకేశ్..**ఇక చెస్ మాస్టర్స్ టోర్నీలో ఓడిపోవడంతో గుకేశ్ భావోద్వేగానికి గురయ్యాడు. చిన్నపిల్లాడి లా కన్నీళ్లు పెట్టుకున్నాడు. తాజాగా ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. నిజానికి ఈ టోర్నీలో వరుసగా రెండో సారి టై బ్రేకర్ లో ఓడిపోయాడు. గతేడాది చైనాకు చెందిన వీ యీతో టాప్ ప్లేస్లో నిలవడంతో ఇద్దరి మధ్య టైబ్రేకర్ నిర్వ హించారు. అందులో కూడా గుకేశ్ పరాజయం పాలయ్యాడు. ఇటీవలే ప్రపంచ చెస్ చాంపియన్షిప్ గెలుచుకుని టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిన గుకేశ్ కు ఈ టోర్నీ మాత్రం అందని ద్రాక్ష పుల్లన అన్న చందంగా మారింది.

### తండ్రి కోసం ప్రపంచ రికార్డ్ సృష్టించిన

# తెలుగమ్మాయి త్రిష గొంగడి!



**(తేజస్వి )**

దంగల్ సినిమా చూసే ఉంటారుగాబీ ఒక తండ్రి తన కుతుర్లను ఆడపిల్లలు తక్కువగా ఆడే కుస్తీలో గెలిపించడం కోసం ఎంత ఎంత తపన పడ్డాడో అన్న కథ జాతీయ వ్యాప్తంగా ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టేలా చేసింది. అలాంటి తండ్రులు నిజంగా కూడా ఉన్నారు అన్నదానికి నిదర్శనమే రామిరెడ్డి. ఇప్పుడు 'అండర్ 19 మహిళల టి 20 మహిళల ప్రపంచ కప్' సందర్భంగా దేశమంతా మార్మోగుతున్న పేరు త్రిష గొంగడి. త్రిష గొంగడి తండ్రే రామిరెడ్డి. ఈ సారి అండర్ -19 మహిళల టి 20 ప్రపంచకప్ లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ గా, టోర్నీలో అత్యధిక స్ట్రైక్ రేట్ తో, టోర్నీ చరిత్రలోనే శతకం సాధించిన ఏకైక క్రికెటర్ గా, ఫైనల్ లో అత్యధిక వికెట్లు కూడా పడగొట్టి క్రీడా చరిత్రలో తనకంటూ ఒక శకాన్ని లిఖించుకున్న యువ క్రికెట్ క్రీడాకారిణే గొంగడి త్రిష.

త్రిష స్వస్థలం ఖమ్మంలోని భద్రాచలం. ఆమె తండ్రికి పిల్లలు పుట్టకముందు నుండే ఆడపిల్ల పుట్టినా, మగపిల్లాడు పుట్టినా ఎదో ఒక క్రీడలో ఆ బిడ్డను రాణించేలా చేయాలనే కల ఉండేది. త్రిష పుట్టాక,చిన్నప్పుడు క్రికెట్ చూస్తున్నప్పుడు అరవడం, కేరింతలు కొట్టడం చూసి ఆమెకు బాల్యంలోనే క్రికెట్ పై ఆసక్తి ఉందని గమనించాడు ఆమె తండ్రి. ముందు ఆమెకు బ్యాడ్మింటన్ లాంటివి పరిచయం చేసినా ఆమె ఆసక్తి క్రికెట్ లోనే ఉందని గమనించి అందులోనే ఆమెను ప్రోత్సహించాడు. స్వతహాగా రామిరెడ్డి కూడా ఒక క్రీడాకారుడు. గతంలో ఆయన కూడా హాకి, క్రికెట్ ఆడేవారు. తర్వాత జీవితంలో స్థిరత్వం కోసం జిమ్ ట్రైనర్ గా ఉద్యోగం చేస్తూ సొంత జిమ్ నడిపేవారు.

పిల్లలకు చిన్నప్పుడు తల్లిదండ్రులు కార్టున్ ఛానల్స్ చూపించడం సాధారణమైన విషయమే. కానీ రామిరెడ్డి మాత్రం దీనికి భిన్నంగా త్రిషకు క్రికెట్ ను చూపించేవారు. త్రిషకు రెండున్నర ఏళ్ల వయసు నుండే స్వయంగా తానే శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. ఐదేళ్ళ వయసులో ఉన్నప్పుడు తనతో పాటు జిమ్ కు తీసుకువెళ్ళి,అక్కడ క్రికెట్ ప్రాక్టిస్ చేయించేవారు. తర్వాత మెరుగైన శిక్షణ కోసం ఆమెను హైదరాబాద్ లోని కోచింగ్ సెంటర్ లో చేర్పించారు.

త్రిష కేవలం క్రికెట్ కే పరిమితం కాలేదు. రోజు ఉదయం నాలుగు గంటలు, సాయంత్రం నాలుగు గంటలు క్రికెట్ ప్రాక్టిస్ ఉన్నా సరే, ట్యూషన్ పెట్టించుకుని మరి చదువులో కూడా వెనుకంజ వేయకుండా దూసుకుపోతూ ఉంది. త్రిష కోచింగ్ కోసం కుటుంబమంతా భద్రాచలం నుండి హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. రెండేళ్లలోపే త్రిష హైదరాబాద్ అండర్-16 జట్టుకు ఆడింది. ఆ తర్వాతి ఏడాదే అండర్-19, అండర్-23లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అటుపై అండర్-19 ఛాలెంజర్ ట్రోఫీలో ఆడే అవకాశం త్రిషకు లభించింది. 2023లో త్రిషకు ఏకంగా ఐసీసీ అండర్-19 ఉమెన్స్ టీ-20 వరల్డ్ కప్లో ఆడే అవకాశం వచ్చింది. ఆ సిరీస్లో ఫైనల్లో 24 రన్స్ చేసి జట్టు విజయానికి తోడ్పడింది. ఇప్పుడు కౌలాలంపూర్ లో భారత మహిళల జట్టు ఐసీసీ అండర్-19 టీ 20 వరల్డ్ కప్ను గెలుచుకుంది. ఈ ప్రపంచ కప్ లో అత్యద్భుతంగా ఆడి ప్రపంచవ్యాప్త ప్రసంసలు అందుకుంటుంది త్రిష గొంగడి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సీరిస్' పురస్కారాలు కూడా సొంతం చేసుకుంది త్రిష. ఈ విజయంతో త్రిష అండర్ -19 ప్రపంచ కప్ లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ గా 2023 లో శ్వేత అనే భారతీయ అమ్మాయి నమోదు చేసిన రికార్డును బద్దలు కొట్టింది. త్రిష ఆటను, గెలుపును, ఆమె పై ప్రపంచం కురిపిస్తున్న ప్రశంసలను చూసి రామిరెడ్డి మురిసిపోయారు. ఆడపిల్లలకు క్రీడల్లో ప్రోత్సాహమే తక్కువగా ఉన్న నేపథ్యంలో మగవారి ఆటగా భావించబడే క్రికెట్ లో ప్రపంచ స్థాయి సత్తా చూపిన త్రిష ఆడపిల్లల్లు క్రీడల్లో ఏం సాధించగలరో చూపించే ఒక దిక్సూచి. తల్లిదండ్రుల ప్రోత్సహిస్తే పిల్లలు ఎంత ఎదగవచ్చో అన్నదానికి ఒక నిదర్శనం రామిరెడ్డి. మరెందరో త్రిషలు మన తెలుగు గడ్డ తేజాలై ప్రపంచ వెలుగులుగా భాసించాలని కోరుకుందాం



# మరో యూవీ దొరికాడోచ్



ఇంగ్లాండ్తో అయిదు టీ20ల సిరీస్లో టీమిండియా జైత్రయాత్ర సాగింది. 4-1 తేడాతో విజయదుందుభి మోగించింది. యంగ్ క్రికెటర్ల సత్తా చాటిందీ సిరిస్. ఐపీఎల్ ఆడిన అనుభవంతో రెచ్చిపోయారు ఈ సిరీస్ మొత్తం. పిడుగుల్లాంటి షాట్లతో విరుచుకుపడ్డారు. బౌలర్లకు చుక్కలు చూపారు. భారత జట్టు ప్లేయర్ల విశ్వరూపానికి అద్దం పట్టింది.. ముంబై వాంఖెడే స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన చివరి టీ20 గేమ్. తొలుత బ్యాటింగ్, ఆ తరువాత బౌలిం గ్లో ప్రత్యర్థికి ముచ్చెమటలు పట్టించారు. ఊపిరాడనివ్వకుండా కట్టిపడేశారు. మ్యాచ్ మొత్తం పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. తొలుత బ్యాటింగ్కు దిగిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లల్లో 9 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. దీన్ని అందుకునే ప్రయత్నం కూడా చేయలేకపోయింది ఇంగ్లాండ్. కనీసం వంద పరుగులు కూడా చేయలేకపోయిందంటే మన బౌలింగ్ ప్రతాపం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. 97 పరుగులకే కుప్పకూలింది. 150 పరుగుల తేడాతో మట్టికరిచింది. బ్యాటింగ్లో అభిషేక్ శర్మ చెలరేగాడు. బౌలర్లపై మెరుపుదాడి చేశాడు. 17 బంతుల్లో హాఫ్ సెంచరీ.. ఆ తరువాత ఇంకో 20 బంతుల్లో సెంచరీ మార్కు్న అందుకున్నాడు. 13 భారీ సిక్సర్లు, ఏడు బుల్లెట్ల వంటి ఫోర్లతో 135 పరుగులు చేశాడు. ఈ క్రమంలో అతను ఎదుర్కొన్నది 54 బంతులు మాత్రమే. అతని బ్యాటింగ్ స్టైల్.. లెజెండరీ బ్యాటర్ యువరాజ్ సింగ్ను గుర్తుకు తెచ్చింది. అతని తరహాలోనే లెఫ్ట్ హ్యాండర్ అభిషేక్ శర్మ. అతని స్టాన్స్, షాట్ సెలెక్షన్, ఫుట్ వర్క్ మొత్తం యూవీని మరిపించేలా సాగింది. ఇదివరకు అభిషేక్ శర్మకు మెంటార్గా వ్యవహరించాడు యువరాజ్. దాన్ని అందిపుచ్చుకున్నాడు అభిషేక్.

ఇంగ్లాండ్పై ఫాస్టెస్ట్ 50 చేసిన బ్యాటర్గా పేరు లిఖించుకున్నాడు. గతంలో టీ20 మ్యాచ్లో ఇంగ్లాండ్పై 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు యువరాజ్ సింగ్. ఇప్పుడు ఆ వారసత్వాన్ని శిష్యుడు కొనసాగించాడు. అదే ఇంగ్లాండ్పై 17 బంతుల్లోనే అర్ధసెంచరీ చేశాడు. ఇంగ్లాండ్పై ఫాస్టెస్ట్ 50 చేసిన రెండో టీమిండియా బ్యాటర్ అభిషేక్ మాత్రమే.

# రిఫరీ శ్రీనాథ్ మెడకు చుట్టుకుంటున్న వివాదం

### ఇంగ్లాండ్ దిగ్గజ రిఫరీ తీవ్ర విమర్శలు

### దూబే స్థానంలో కంకషన్ సబ్బిట్యూట్ గా రాణాను తీసుకురావడం పై ఆగ్రహం

### కంకషన్ సబ్ స్టిట్యూట్ గా లైక్ టు లైక్ ప్లేయర్ రావాల్సి ఉన్నా జరగని వైనం



పుణేలో జరిగిన నాలుగో టీ20లో మొదలైన కంకషన్ సబ్బిట్యూట్ వివాదం భారత మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్ మెడకు చుట్టుకునేట్లు కనిపిస్తోంది. ఆ మ్యాచ్లో తొలుత భారత్ బ్యాటింగ్ చేయగా ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ ఐదో బంతికి దూబే హెల్మెట్ కి బంతి తాకింది. ఆ తర్వాత ఫీల్డింగ్ కి దూబే రాలేదు. అతని స్థానంలో కంకషన్ సబ్బిట్యూట్ గా పేసర్ హర్షిత్ రాణాను తీసుకురావడం వివాదస్పదమైంది. నిజానికి కంకషన్ సబ్ స్టిట్యూట్ గా లైక్ టు లైక్ ప్లేయర్ రావాల్సి ఉంది. అంటే బౌలర్ స్థానంలో బౌలర్, బ్యాటర్ స్థానంలో బ్యాటర్ అలాగన్నమాట. అయితే ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ ఆల్ రౌండర్ అయిన దూబే స్థానంలో స్పెషలిస్టు పేసర్ రాణాను తీసుకురావడంపై క్రికెట్ ప్రపంచంలో అభ్యంతరం వ్యక్తమైంది. దీనిపై ఇంగ్లాండ్ మాజీలు, భారత మాజీలు, మరికొంతమంది కూడా సరికాదని వాదించారు. తాజాగా దీనిపై ప్రముఖ మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ కూడా అభ్యంతరం తెలిపాడు.

**అపార అనుభవం..** అంతర్జాతీయ క్రికెట్లో బ్రాడ్ కు మ్యాచ్ రిఫరీగా అపార అనుభవం ఉంది. రంజన్ మదుగల్లె (798 మ్యాచ్ లు), జెఫ్ క్రో (656) తర్వాత అత్యధిక ఇంటర్నేషనల్ మ్యాచ్ లకు రిఫరీగా పని చేసిన అనుభవం ఉంది. తను ఇప్పటివరకు 622 మ్యాచ్ లకు రిఫరీగా పని చేశాడు. పుణే మ్యాచ్ ద్వారా ఐసీసీ తిరిగి పాత రోజుల్లోకి వెళుతోందని, అవి పక్షపాతం, అవినీతితో కూడుకుని ఉన్నవని వ్యాఖ్యానించాడు. అలాగే దూబేకి ఎట్టి పరిస్థితుల్లోనూ రాణా లైక్ టూ లైక్ రీప్లేస్ మెంట్ కాబోదని వ్యాఖ్యానించాడు. ఇక మ్యాచ్ ల్లో తటస్థ రిఫరీలను ఉంచాల్సిన అవసరం ఉందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నడు. అప్పుడే ఇలాంటి నిర్ణయాలకు చెల్లు చీటి పడుతుందని వ్యాఖ్యానించాడు. నిజానికి టెస్టుల విషయానికొస్తే తటస్థ అంపైర్లను వాడుతున్నారు. అయితే లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ సిరీస్ ల్లో మాత్రం ఆయా దేశాలకు చెందిన అంపైర్లనే వాడుతున్నారు. ఇప్పుడు అన్ని మ్యాచ్ లకు రిఫరీలను కూడా తటస్థులనే ఎంపిక చేయాలని బ్రాడ్ పేర్కొంటున్నాడు.

**ఇండియాకు ఆ అవసరం లేదు..** మరోవైపు కంకషన్ సబ్ స్టిట్యూట్ గా రాణాను తీసుకురావడంపై లిటిల్ మాస్టర్, మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ ఫైరయ్యాడు. భారత జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారని, ఇలా కంకషన్ సబ్ స్టిట్యూట్లతో గెలవాల్సిన ఖర్మ ఏంటని హెడ్ కోచ్ గౌతం గంభీర్ ను ఉద్దేశిస్తూ పేర్కొన్నాడు. తన 11 మంది ప్లేయర్లతో ఇండియా గెలవదని, కంకషన్ సబ్ స్టిట్యూట్ లాంటి చేష్టలతో గెలవాల్సిన అవసరం భారత్ కు లేదని పేర్కొన్నాడు. ఇక ఆ మ్యాచ్ లో కంకషన్ సబ్ స్టిట్యూట్ అవసరమే లేదన్నాడు. గాయం తగిలేటప్పటికే బ్యాటింగ్ పూర్తి కావడంతో దూబే స్థానంలో వేరే ఏ ప్లేయర్ నైనా తీసుకుంటే బాగుండేనని పేర్కొన్నాడు.

ఏదేమైనా 5 టీ20ల సిరీస్ ముగిసినా కంకషన్ వివాదం జోరు మాత్రం తగ్గడం లేదు. అయితే ఐదో టీ20లో 150 పరుగులతో ఇంగ్లాండ్ ను చిత్తు చేసి తనపై వస్తున్న విమర్శలకు ఇండియా ధీటైనా జవాబిచ్చింది. ఇక ఈనెల 6 నుంచి ఇంగ్లాండ్, ఇండియా ల మధ్య 3 వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది.

# ఇర్ఫాన్ పఠాన్ 'పొగమంచు' వ్యాఖ్యలు




భారత్తో జరిగిన ఐదు టీ20ల సిరీస్ను ఇంగ్లండ్ కోల్పోయింది. కేవలం ఒక్క మ్యాచ్లోనే గెలిచింది. అయితే, ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్లో ఓటమి అనంతరం ఇంగ్లండ్ వైస్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ స్పందించిన తీరు అభిమానులను, మాజీ క్రికెటర్లను ఆశ్చర్యపరిచింది. పొగమంచు ఎక్కువగా ఉండటంతో తమకు కష్టంగా మారిందని తెలిపాడు. వరుణ్ చక్రవర్తి బౌలింగ్ను ఎదుర్కోలేకపోయినట్లు వ్యాఖ్యానించాడు. తాజాగా పొట్టి సిరీస్ను నెగ్గిన భారత్ను అభినందించే క్రమంలో మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఆ అంశాన్ని గుర్తుచేస్తూ పోస్టు పెట్టాడు. "కుర్రాళ్లు అద్భుతం చేశారు. ఐదు టీ20ల సిరీస్లో భారత్కు ఇబ్బందులేమీ లేవు. పాపం ఇంగ్లండ్కే పొగమంచు సమస్య' అనే అర్థంలో ఇర్ఫాన్ స్పందించాడు.

**హ్యారీ బ్రూక్ ఏమన్నాడంటే? :** "వరుణ్ చక్రవర్తి అద్భుతమైన బౌలర్. అతడిని ఎదుర్కోవడం చాలా కష్టం. పొగమంచు కారణంగా వరుణ్ బౌలింగ్ మరింత ప్రమాదకరంగా మారింది. ముమ్ముందు బంతి స్పష్టంగా కనిపిస్తుందని భావిస్తున్నా" అని హ్యారీ బ్రూక్ వ్యాఖ్యానించాడు. అయితే, ఆ తర్వాత చెన్నై మ్యాచ్లోనూ వరుణ్కే బ్రూక్ తన వికెట్ ఇచ్చేశాడు. అక్కడ రెండు వికెట్లు తీశాడు. దీంతో అశ్విన్ స్పందిస్తూ.. 'చెన్నైలో ఏమీ పొగమంచు లేదు. అయినా వరుణ్ అదరగొట్టాడు. ఫస్ట్ అతడు కేవలం లెగ్స్పిన్ మాత్రమే వేస్తాడని అనుకోవద్దు. గూగ్లీలు సంధిస్తాడు' అని పేర్కొన్నాడు. అనూహ్యంగా రాజ్కోట్లో జరిగిన మ్యాచ్లో వరుణ్ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. కానీ, భారత్ బ్యాటింగ్లో విఫలం కావడంతో ఓడిపోయింది.

# కే-ర్యాంప్ ప్రారంభం...

## ఈ సారి కూడా గట్టిగానే కొడతాడేమో?



కిరణ్ అబ్బవరం గతేడాది క సినిమాతో బాక్సాఫీస్ను షేక్ చేశారు. ఆయన కెరీర్లోనే క సినిమా హయ్యస్ట్ గ్రాసర్గా నిలిచింది. అలాంటి డిఫరెంట్ సబ్జెక్ట్ తరువాత కిరణ్ అబ్బవరం ఎలాంటి సినిమా చేస్తారు? ఎలాంటి సబ్జెక్టులు ఎంచుకుంటారు? అన్న కుతుహలం ఆడియెన్స్లో పెరిగిపోయింది. ఈ క్రమంలో కిరణ్ అబ్బవరం 11వ ప్రాజెక్ట్ అప్డేట్ వచ్చింది.
సామజవరగమన, ఊరుపేరు భైరవకోన వంటి బ్లాక్ బస్టర్ల తరువాత హాస్య మూవీస్ బ్యానర్లో ప్రొడక్షన్ నంబర్ 7గా సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ నిర్మిస్తున్న కొత్త ప్రాజెక్ట్కి కె-ర్యాంప్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ మూవీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కె-ర్యాంప్ సినిమాకు కొత్త డైరెక్టర్ జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం జరిగిన ఈ సినిమాకు పూజా కార్యక్రమానికి దిల్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి క్లాప్ కొట్టారు. నిర్మాత అనిల్ సుంకర కెమెరా స్విచ్ఛాన్ చేశారు. డైరెక్టర్స్ విజయ్ కనకమేడల, రామ్ అబ్బరాజు, యదు వంశీ, రైటర్ ప్రసన్న స్క్రిప్ట్ అందజేశారు. యోగి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, వంశీ నందిపాటి, సీనియర్ నరేష్ పాల్గొన్నారు. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్ చూస్తుంటే నిజంగానే ర్యాంప్ ఆడించేలా ఉన్నారు. ఇదేదో యాక్షన్ సీక్వెన్స్కు సంబంధించిన స్టిల్లా కనిపిస్తోంది. కిరణ్ అబ్బవరంను పూర్తిగా చూపించలేదు గానీ.. చుట్టూ ఆ మందిని చూస్తుంటే భారీ యాక్షన్ సీక్వెన్స్ను ప్లాన్ చేసినట్టుగానే ఉన్నారు. టైటిల్ లోగోలో ఉన్న ఆ బొమ్మ, ఆ మందు సీసా, ఆ ఫుట్ బాల్ను చూస్తుంటే అందరిలోనూ ఆసక్తిరేకెత్తించేలా ఉన్నాయి. కథ ఏమై ఉంటుందా? అనే చర్చలు లేవనెత్తేలా ఈ టైటిల్ పోస్టర్ ఉంది.

# వృషభ షూటింగ్ పూర్తి



కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ ప్రస్తుతం ఓ భారీ బడ్జెట్ మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. పాన్ ఇండియన్ ప్రాజెక్టా ఈ మూవీని కనెక్ట్ మీడియా, బాలాజీ టెలీ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తోంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ స్థాయిలో ఈ మూవీని శోభా కపూర్, ఏక్తా కపూర్, సీకే పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ వ్యాస్, విశాల్ గుర్నాని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. మైథలాజికల్, యాక్షన్, ఎమోషనల్ కంటెంట్తో రాబోతోన్న వృషభ చిత్రాన్ని టెక్నికల్గా హై స్టాండర్డ్స్లో రూపొందిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ చివరి షెడ్యూల్ ముంబైలో ముగిసింది. ఇక షూటింగ్ పూర్తి అవ్వడంతో సెట్లో చిత్రయూనిట్ అంతా కూడా సందడి చేశారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తి అవ్వడంతో పోస్ట్ ప్రొడక్షన్ పనుల్ని స్టార్ట్ చేయనున్నారు. విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ డిజైన్, ఎడిటింగ్ ఇలా అన్ని పనుల్ని ప్రారంభించబోతోన్నారు. ఈ మూవీని మలయాళం, తెలుగు భాషల్లో తెరకెక్కించారు. ఈ ఏడాది దీపావళి కానుకగా ఈ సినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాను గ్రాండ్గా రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేస్తున్నారు.

## కర్మ స్థలంలో నటించడంతో చాలా సంతృప్తి కలిగింది



రాయ్ ఫిల్మ్స్ బ్యానర్పై శ్రీనివాస్ సుబ్రహ్మణ్య నిర్మాణంలో రాకీ షెర్మన్ తెరకెక్కించిన చిత్రం కర్మ స్థలం. ఈ సినిమాలో అర్చన శాస్త్రి, మితాలి చౌహాన్, వినోద్ అల్వా, కలకేయ ప్రభాకర్, బాలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించారు. పాన్ ఇండియా రేంజ్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ను రిలీజ్ చేశారు. కర్మస్థలం అంటూ రిలీజ్ చేసిన ఈ పోస్టర్లో కనిపించిన పాత్రలు, ఆ పోస్టర్ను డిజైన్ చేసిన తీరు ఆకట్టుకునేలా ఉంది. ఇక అర్చనా లుక్, గెటప్ ఈ పోస్టర్లో హైలెట్ అవుతోంది. బ్యాక్ గ్రౌండ్లో అమ్మవారి షాడో కనిపించడం చూస్తుంటే.. ఈ చిత్రానికి ఏ రేంజ్లో వీఎఫ్ఎక్స్ను వాడారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్తో సినిమా మీద అంచనాలు పెంచేశారు. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన అనంతరం.. హీరోయిన్ అర్చన మాట్లాడుతూ.. మహిషాసుర మర్దిని కాన్సెప్ట్తో ఈ మూవీని తెరకెక్కించారు. ఇంత మంచి సబ్జెక్ట్ని, కర్మ స్థలం వంటి అద్భుతమైన టైటిల్తో సినిమాను తెరకెక్కించిన రాకీ కి థాంక్స్. కథను చెప్పేందుకు వచ్చినప్పుడు రాకీని చూసి కొత్త వాడు కదా.. ఎలా తీస్తారో అని అనుకున్నాను. కానీ కథను అద్భుతంగా నెరేట్ చేశారు. కథను చాలా మంది అద్భుతంగా చెబుతారు. కానీ దాన్ని తెరపైకి తీసుకురావడంలో తడబడుతుంటారు. కానీ నిర్మాత శ్రీనివాస్ సహకారంతో దర్శకుడు సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. క్వాలిటీ పరంగా ఈ మూవీ పాన్ ఇండియ స్థాయిలో ఉంటుంది. ఈ సినిమా పట్ల చాలా సంతోషంగా, సంతృాప్తిగా ఉన్నాను. ఈ మూవీ నాకు చాలా ప్రత్యేకం. నా హృాదయానికి ఎంతో దగ్గరైన చిత్రమిది. ఫస్ట్ లుక్ అద్భుతంగా ఉంది.



# కన్నప్పలో ప్రళయకాల రుద్రుడు

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టా కన్నప్ప సినిమాను మోహన్ బాబు అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్ పెంచేశారు. ప్రతీ సోమవారం కన్నప్ప చిత్రంలోని పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సోమవారం నాడు కన్నప్ప నుంచి ప్రభాస్ పాత్రను రివీల్ చేశారు. రుదడిగా ఈ చిత్రంలో ప్రభాస్ అద్భుతంగా కనిపించబోతున్నాడు. ప్రళయ కాల రుదడు.. త్రికాల మార్గదర్శకుడు.. శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోషిస్తున్న పవర్ ఫుల్ పాత్రను అందరికీ పరిచయం చేశారు. ప్రభాస్ వేషధారణ, లుక్ చూస్తుంటే దైవత్వం ఉట్టి పడేలా కనిపిస్తోంది. ఇప్పటికే కన్నప్ప నుంచి శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ ఫస్ట్ లుక్ పోస్టర్లను చిత్రయూనిట్ రివీల్ చేసింది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, శరత్ కుమార్, మోహన్ బాబు, బ్రహ్మానందం వంటి మహామహులెందరో నటిస్తున్నారు.

## తండేల్ ప్యూర్ లవ్ స్టోరీ గూస్ బంప్స్ మూమెంట్స్



యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఈ రోజు నిర్మాత బన్నీవాసు విలేకరుల సమావేశంలో తండేల్ విశేషాల్ని పంచుకున్నారు.

తండేల్ ఎలా స్టార్ట్ అయ్యింది ?
నా క్లాస్ మేట్ భాను. తను కో ప్రొడ్యూసర్ గా కూడా చేస్తాడు. రైటర్ కార్తిక్ దగ్గర ఈ కథ విని బావుందని నా దగ్గరికి తీసుకొచ్చాడు. కార్తిక్ చెప్పిన కథలో ఎసెన్స్ నాకు చాలా నచ్చింది. తనది కూడా మత్సలేశ్యం ఊరు పక్కనే. అక్కడ స్ఫూర్తి పొంది కథని రాసుకున్నాడు. పాయింట్ నాకు చాలా నచ్చింది. కార్తికేయ 2 తర్వాత చందు గారికి ఈ కథ వినమన్నాను. తనకీ చాలా నచ్చింది. అలా డెవలప్ చేసుకుంటూ వచ్చాం. చాలా రీసెర్చ్ చేశాం. ఈ కథ కోసం కొందరి కలిసినప్పుడు వారు చెప్పిన కొన్ని విషయాలు గూస్ బంప్స్ తీసుకొచ్చాయి. ఈ విషయాలన్నీ చెప్పడానికి రాజు సత్య అనే ఫిక్షనల్ క్యారెక్టర్స్ ని డైరెక్టర్ చందు డిజైన్ చేశారు. ఈ క్యారెక్టర్స్ ద్వార జరిగిన కథ చెప్పాం.
ఇది ప్యూర్ లవ్ స్టోరీ. రాజు సత్య ప్రేమ కథ చాలా కీలకం. ఆ లవ్ స్టోరీ ద్వారా ఒరిజినల్ గా జరిగిన స్టోరీని చూపించుకుంటూ వచ్చాం. ఇది యాభై శాతం ఫిక్షన్. యాభై శాతం నాన్ ఫిక్షన్. డైరెక్టర్ గారి విజన్ ని వందశాతం ఫాలో అయ్యాం.

తండేల్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి ?
మత్సలేశ్యం అనే ఊరుని భేస్ చేసుకుని తీసుకున్న కథ ఇది. ఇక్కడి వారు గుజరాత్ పోర్ట్ కి ఫిషింగ్ కి వెళ్తారు. అక్కడ బోట్లు వున్న వారికి బిరుదులు వుంటాయి. మెయిన్ లీడర్ ని తండేల్ అంటారు. ఇది గుజరాతీ వర్డ్.

తండేల్ అవుట్ వుట్ చూసి నాగార్జున గారి రెస్పాన్స్ ఏమిటి?
రీసెంట్ గా ఆయన్ని నేను కలవలేదు. అయితే కంటెంట్ ఆయన కి బాగా నచ్చిందని చైతన్య గారు చెప్పారు.

చైతు కి ఈ కథ ఎప్పుడు చెప్పారు?
నాలుగేళ్ల క్రితం ఓ ఇన్విటేషన్ ఇవ్వడానికి వెళ్లాను. ఈ మధ్య విన్న మంచి కథ ఏమిటని అడిగారు. అప్పుడు ఈ కథ గురించి చెప్పాను. ఆయనకి పాయింట్ చాలా నచ్చింది. భలే వుంది మనం చేస్తున్నామని అన్నారు. అయితే ఇందులో ఫిషర్ మ్యాన్ క్యారెక్టర్, సముద్రంలోకి వెళ్లిన తర్వాత నెలల పాటు స్నానం వుండదు, అంతా ఒరిజినల్ లా షూట్ చేయాలని అనుకుంటున్నాం.. యాస కూడా వుంటుందని చెప్పాను. 'నేను వర్క్ చేస్తా'నని చెప్పారు. ఆయన ఈ పాత్ర కోసం మౌల్డ్ అయిన విధానం అద్భుతం. ఆడియన్స్ అందరికీ ఫెబ్రవరి 7న చైతు గారు సర్ ప్రైజ్ ఇస్తారు. చివరి అరగంట కుమ్మేశారు. సాయి పల్లవి సినిమా చూసి 'నేను మామూలుగా చేసుకుంటూ వెళ్లాను. చైతు గారు నాకు గట్టి కాంపిటేషన్ ఇస్తున్నారు'అని చెప్పి తనకి మ్యాచ్ అయ్యేలా పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. శివుని పాటలో సాయి పల్లవి చైతు డ్యాన్స్ థియేటర్స్ లో పూనకం తెప్పిస్తుంది.

## ఇట్స్ కాంప్లికేటెడ్ అంటున్న సిద్ధు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ చిత్రం కృాష్ణ అండ్ హిస్ లీల. 2020లో కరోనా మహమ్మారి సమయంలో ఓటీటీలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్స్టెంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీ పై ఒక రిఫషింగ్ టేక్, ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడు, రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రాన్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నారు. డిజిటల్ లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్తో థియేటర్లలోకి వస్తుంది - ఈ సినిమా టైటిల్ను 'ఇట్స్ కాంప్లికేటెడ్'గా మార్చారు. ఈ కొత్త టైటిల్ మరింత ఆసక్తిని జోడించడమే కాకుండా, సినిమా కంటెంట్ కి పర్ఫెక్ట్ గా యాప్ట్ అయ్యింది. రానా దగ్గుబాటి, సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పెరెపు ఓ హిలేరియస్ వీడియోతో ఈ అనౌన్స్మెంట్ చేశారు. ప్రమోషనల్ యాక్టివిటీస్ గురించి కూడా హింట్ ఇచ్చారు.



## తలా తెలుగు అండ్ తమిళ్ ట్రైలర్

రణం మూవీతో దర్శకుడుగా సత్తా చాటిన అమ్మ రాజశేఖర్ మరోసారి అద్భుతమైన చిత్రంతో వస్తున్నాడు. తలా అనే టైటిల్ తో రూపొందుతోన్న ఈ చిత్ర ట్రైలర్ కు తెలుగులో అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఈ మధ్య కాలంలో ఇంత మంచి ట్రైలర్ రాలేదు అనే మాట ఇండస్ట్రీ నుంచి కూడా వినిపించింది. ఇక తాజాగా ఈ మూవీ తమిళ్ ట్రైలర్ ను వెర్సటైల్ ప్యాన్ ఇండియా యాక్టర్ విజయ్ సేతుపతి చేతల మీదుగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ ను చూసిన విజయ్ సేతుపతి సైతం చాలా చాలా ఇంప్రెస్ అయ్యారు. ఓ స్టార్ హీరో రేంజ్ లో కనిపిస్తోంది మూవీ అని ప్రశంసించారు. ఇలాంటి మూవీతో డెబ్యూ ఇవ్వడం అనేది ఖచ్చితంగా రాగిన్ రాజ్ కు చాలా పెద్ద కెరీర్ ను ఇస్తుందని కితాబునిచ్చాడు. తమిళ్ లో ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. విజయ్ సేతుపతి వంటి వారి నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావడంతో బిజినెస్ పరంగానూ తలా ఊహించిన దానికంటే చాలా ఫ్యాన్సీగా వెళుతోంది.



# సతీ లీలావతి ప్రారంభం



ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో.. వైవిధ్యమైన ప్రాతలతోకథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోమన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం. 1గా భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృాఎతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం సతీ లీలావతి. సోమవారం ఉదయం ఈ సినిమా పూజా కార్యక్రమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, చిత్ర సమర్పకులు జెమినీ కిరణ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి.ఆనంద ప్రసాద్, అన్నే రవి, డైరెక్టర్ తాతినేని సత్య తండ్రి, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ సహా పలువురు సినీ ఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత హరీష్ పెద్ది క్లాప్ కొట్టారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా,సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు.
ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు తాతినేని సత్య ఆహ్లాదాన్ని కలిగించే చక్కటి ఎంటర్టైనర్గా సతీ లీలావతి రూపొందుతుంది. మనస్ఫూర్తిగా నవ్వుకునే రొమాంటిక్ డ్రామాగా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో సినిమా తెరకెక్కుతుంది. లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జోడీ ఫ్రెష్ లుక్తో మెప్పించనున్నారు. సినిమా రెగ్యులర్ షూటింగ్ను కూడా నుంచే ప్రారంభిస్తున్నాం అన్నారు.

# ఒక పథకం ప్రకారం చివరి వరకు సస్పెన్సే



సంచలన దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ నటించిన సీట్ ఎడ్జ్ సస్పెన్స్ థ్రిల్లర్ ఒక పథకం ప్రకారం. వినోద్ విహాన్ ఫిల్మ్స్ - విహారి సినిమా హౌస్ ప్రై. లిమిటెడ్ బ్యానర్స్ పై గార్లపాటి రమేష్ తో కలిసి నిర్మిస్తూ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. శ్రీలక్ష్మి ఫిలిమ్స్ బాపిరాజు ఈ మూవీని రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. ఆయన చెప్పిన ఆసక్తికరమైన విషయాలివే..

మీ సినీ జర్నీ ఎలా ప్రారంభమైంది? మాలీవుడ్లో మీరు చేసిన చిత్రాలేంటి?
చాలా చిన్న వయసులో మాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చాను. నేను అక్కడ ప్రొడక్షన్ చేశాను. చాలా చిత్రాలను నిర్మించాను. దర్శకత్వం వహించాను. నేను చేసిన చిత్రాలకు జాతీయ అవార్డులు కూడా వచ్చాయి. ఫాహద్ ఫాజిల్ను, గోపీ సుందర్ వంటి వారిని ఇండస్ట్రీకి నేనే పరిచయం చేశాను. ఇప్పుడు మమ్ముట్టి సర్, ఫాహద్ ఫాజిల్లతో ప్రాజెక్టులు కూడా చేస్తున్నాను.

ఒక పథకం ప్రకారం సినిమా జర్నీ ఎలా ప్రారంభమైంది?
చిన్నప్పుడు మా ఇంటి పక్కన తెలుగు వాళ్లుండే వారు. వారింట్లోనే నేను ఎక్కువగా ఉండేవాడ్ని. అలా నాకు తెలుగు అలవాటు అయింది. ఆ టైంలో వారింట్లో నేను ఎన్టీఆర్ గారి సినిమాలు చూసేవాడిని. తెలుగులో నాకు సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఉంది. పైగా నాకు సాయి రామ్ శంకర్ ఎప్పటి నుంచో తెలుసు. మేం ఇద్దరం చాలా మంచి స్నేహితులం. ఓ సారి ఈ కథ గురించి చెప్పాను. అలా ఈ జర్నీ ప్రారంభమైంది.

ఒక పథకం ప్రకారం ఎలా ఉండబోతోంది? కాన్సెప్ట్ ఏంటి?
ఇది ఒక స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ. ప్రతీ శుక్రవారం ఎన్నో సినిమాలు వస్తుంటాయి. ఈ శుక్రవారం మాత్రం ప్రేక్షకులు చాలా కొత్త ఎక్స్పీరియెన్స్ను చూడబోతోన్నారు. తెలుగు ఆడియెన్స్కు ఇది చాలా కొత్తగా అనిపిస్తుంది. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సీటు అంచున కూర్చోబెట్టేలా ఉంటుంది. ఇంటర్వెల్లోనే విలన్ ఎవరో కనిపెట్టండని ముందే సవాల్ విసురుతున్నాం.

ఒక పథకం ప్రకారం ప్రమోషన్ను ఎలా ప్లాన్ చేశారు?
ఇంటర్వెల్ తరువాత విలన్ ఎవరో కనిపెడితే పది వేలు ఇస్తామని అంటున్నాం. 50 థియేటర్ల నుంచి.. థియేటర్కి ఒకరు చొప్పున 50 మంది విజేతలకు 10 వేల రూపాయల చొప్పున బహుమతిని అందిస్తాం. మా సినిమాను వీలైనంత వరకు జనాల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాం.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.